ప్రజాశక్తి
ఆదివారం 5 జనవరి 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

తమాషాపై రచ్చ!

వాదులాడుకుంటున్న టిడిపి, వైసిపి కౌన్సిలర్లు

- గుంటూరు కౌన్సిల్‌లో గలాభా
- కమిషనర్ వర్సెస్ డిప్యూటీ మేయర్
- సమావేశాన్ని బహిష్కరించిన యంత్రాంగం
- రెండో దఫా భేటీలోనూ ఎజెండా అంశాలపై అసంపూర్తి చర్చ
- వైసిపి తీరుకు నిరసనగా టిడిపి వాకౌట్
- ప్రభుత్వానికి నివేదిక పంపనున్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థ సమావేశం శనివారం వాడీవేడిగా జరిగింది. మేయర్ కావటి మనోహర్ నాయుడు అధ్యక్షత వహించారు. డిప్యూటీ మేయర్ వ్యాఖ్యలకు నిరసనగా కమిషనర్ పులి శ్రీనివాసులతో పాటు అధికార యంత్రాంగం మొత్తం సమావేశాన్ని బహిష్కరించింది. గుంటూరు చరిత్రలో మొత్తం యంత్రాంగం సమావేశాన్ని బహిష్కరించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నిబంధనల ప్రకారం కమిషనర్ సమావేశాన్ని బహిష్కరించి వెళ్లరాదని ఆయనతోపాటు యంత్రాంగం మొత్తం సమావేశానికి దూరంగా ఉండటాన్ని మేయర్ కావటి మనోహర్ నాయుడుతో పాటు వైసిపి కార్పొరేటర్లు తప్పుబట్టారు. వైసిపి అధికారుల పట్ల దూకుడు తగ్గించుకోవాలని, గత ▶ 2లో

కెఎస్ లక్ష్మణరావు గెలుపునకు కృషి చేయాలి

ప్రజాసంఘాల సమావేశంలో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి పిలుపు

2 లో

5 లో

గుంటూరులో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం

4 లో

నరసరావుపేట కార్యక్రమంలో విద్యార్థుల ప్రాజెక్టు నమూనాలను పరిశీలిస్తున్న పల్నాడు కలెక్టర్

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

కౌల్దార్లకు రూ.30 వేల పెట్టుబడి సాయం ఇవ్వాలి : కౌలురైతు సంఘం

ప్రజాశక్తి-సత్తెనపల్లి : అన్నదాత సుఖీభవ పథకం కింద కౌలు రైతులకు రూ.30 వేల పెట్టుబడి సాయం ఇవ్వాలని కౌలురైతు సంఘం డిమాండ్ చేసింది. సంఘం పల్నాడు జిల్లా కమిటీ సమావేశం స్థానిక పుతుంబాక భవన్‌లో శనివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.రామరావు, వై.రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా రైతులకిచ్చే రూ.6 వేలను రూ.10 వేలకు పెంచుతున్నట్లు ప్రధాని ప్రకటించినా కౌలురైతులకు మాత్రం ఇవ్వడం లేదన్నారు. రైతులను వైసిపి మోసం చేసిందని విమర్శించిన టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పుడు కేంద్రం ఇచ్చే రూ.10 వేలతో కలిపి రూ.20 వేలను మూడువిడతలగా ఇస్తామని ప్రకటించిందని, అయితే ఇప్పటికే సంవత్సరం అయిపోయిందని విమర్శించారు. మిగతా నాలుగేళ్లలో ఒక్కో రైతుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది రూ.40 వేలేనని, ఎన్నికల వాగ్దానంలో మాత్రం ఏడాదికి రూ.20 వేల చొప్పున ఐదేళ్లలో రూ.లక్ష ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌల్దార్లకు గత ప్రభుత్వం రూ.13,500 ఇవ్వగా తాజా ప్రభుత్వం ఎలా ఇస్తుందనే వివరాలు మాత్రం చెప్పడం లేదన్నారు. కౌలు రైతుల కొత్త చట్టాన్ని తెచ్చి వీరికి ఖరీఫ్ సీజన్‌లో రూ.30 వేల పెట్టుబడి సాయం ఇవ్వాలని కోరారు. సమావేశంలో పి.మహేష్, టి.హనుమంతరావు, లక్ష్మీనారాయణ, బి.వెంకాయమ్మ పాల్గొన్నారు.

నరసరావుపేట మండలంలో నేలవాలిన వరిని కోస్తున్న చైన్ మిషన్

నేలపై పంట.. ఖర్చుల తంట..

పడిపోయిన వరిని కోయడానికి రైతులకు అదనపు వ్యయం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఖరీఫ్‌లో సాగైన వరి నూర్పిడి దశకు చేరుకుంది. గతేడాది డిసెంబర్‌లో వానలకు కొన్ని గ్రామాల్లోని వేల ఎకరాల వరిపైరు నేలవాలగా ఆ పంటను కాపాడుకోవడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పల్నాడు జిల్లాలో ఖరీఫ్‌లో 67345 ఎకరాల్లో వరి సాగైంది. తుపాను ముగిసిందనుకునే లోగా మళ్లీ వానలు వస్తుండడంతో పంట దెబ్బతినకుండా ఎలాగైనా దక్కించుకోవాలని రైతులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే వరి కోతలను ముమ్మరం చేశారు. కోయడానికి వీల్లేని విధంగా పైరు పడిపోవడంతో యాత్రాలను ఆశ్రయిస్తున్నారు. అంతకు ముందు టైరు కోత మిషన్లను పంట కోతలకు తెచ్చుకుని గంటకు రూ.2 వేలు చెల్లించేవారు. అయితే ప్రస్తుతం వాటితో కోతలు వీలవడం లేదు. వానల నేపథ్యంలో పొలాలన్నీ తడారకపోవడంతో చైన్ మిషన్‌తోనే కోతలు కోయాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి గంటకు రూ.2800 నుండి రూ.3200 వరకు చెల్లిస్తున్నారు. సాధారణంగా ఎకరా వరికోతకు గంట నుంచి గంటంపావు పడుతుంది. ప్రస్తుతం నేలవాలిన వరి పైర్లను కోయాలంటే రెండు నుండి 2.40 గంటల వరకూ పడుతోంది. దీంతో గతంకంటే అదనంగా రూ.3 వేల వరకూ రైతులకు ఖర్చవుతోంది. మరోవైపు ధాన్యానికి సరైన ధరలేక నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు.

రూ.1500 కంటే తక్కువకే అడుగుతున్నారు

కొంగర కోటిరెడ్డి, రైతు, ఉప్పలపాడు, నరసరావుపేట మండలం.

వానలతో పంట నాణ్యత తగ్గింది. రూ.1500 కంటే తక్కువకే వ్యాపారులు అడుగుతున్నారు. నారు పోసే సమయంలో అనువైన విత్తనాలు జెజిఎల్ 384 రకం కోసం 10 రోజులుపాటు ఏపీ సీడ్స్ కార్యాలయం చుట్టూ తిరిగాను. అంత కష్టపడి, ఎంతో ఖర్చుపెట్టి సాగు చేస్తే పంటను వానలు నేలవాల్చాయి. పదెకరాల నూర్పిడికి సాధారణ ధర కంటే అదనంగా రూ.40 వేలు ఖర్చయింది. మద్దతు ధరకు కొంటే కొంతైనా గట్టెక్కుతాం.

యువతను వ్యవసాయం వైపు ప్రోత్సహించాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా అభ్యుదయ రైతుల పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు

రైతు దంపతుల్ని సత్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, లావు రత్తయ్య, శ్రీకృష్ణదేవరాయలు

ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్న వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తేనే భవిష్యత్తులో మరింత మంది యువత వ్యవసాయం చేయడానికి ఆసక్తి చూపుతారని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ, రైతునేస్తం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అభ్యుదయ రైతులకు పురస్కారాలను శనివారం ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి 250 మంది రైతు దంపతులకు సన్మానించారు. విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా రైతులను ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు. డ్రోన్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం వల్ల వ్యవసాయం బాగా ▶ 2లో

సమావేశాన్ని బహిష్కరించి బయటకు వెళ్తున్న కమిషనర్, అధికారులు... సమావేశంలో మేయర్ మనోహర్

తమాషాపై రచ్చ!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంలో మాదిరిగానే వ్యవహరించడం సరికాదని, తాము అధికారులతో సానుకూల దృక్పథంతో వుంటామని టిడిపి కార్పొరేటర్లు వ్యాఖ్యానించారు. వైసిపి తీరుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నట్టు టిడిపి కార్పొరేటర్లు కూడా బయటకు వెళ్లిపోయారు. మొత్తంగా కార్పొరేటర్లుకు, అధికారులకు మధ్య ఏర్పడిన వివాదం ఎటు దారితీస్తుందో ఆసక్తికరంగా మారింది. కమిషనర్ శ్రీనివాసులు సమావేశంలో జరిగిన తీరును మునిసిపల్ పరిపాలన శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదించినట్టు తెలిసింది. రాష్ట్ర అధికారుల సూచన మేరకు తదుపరి సమావేశం జరిపే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్ ఉన్న నేపథ్యంలో కార్పొరేటర్ రోషన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కార్పొరేషన్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల వినియోగం పూర్తిగా పరిపాలనా పరమైన అంశం అని రాయడాన్ని డిప్యూటీ మేయర్ బాలవజ్రబాబు తప్పుపట్టారు. అంతేగాక ఈ పదం ఎవరు రాశారని నిలదీశారు. ఈ పదం ఎలా రాస్తారని ప్రశ్నించారు. ఏం తమాషాగా ఉందా అని వ్యాఖ్యానించారు. ఈ పదం రాయడం ద్వారా కార్పొరేటర్లను, కౌన్సిల్‌ను అవమానించడమేనని అన్నారు. ఏం తమాషా చేస్తున్నారా అని డిప్యూటీ మేయర్ అన్న మాటల్ని కమిషనర్ శ్రీనివాసులు తప్పుపట్టారు. అయితే తమాషా అనే పదం సహజంగా వినియోగించే పదం అని సిఎం చంద్రబాబు నాయుడు తరచూ వినియోగిస్తారని బాల వజ్రబాబు అనగా చంద్రబాబుతో పోల్చుకోవడాన్ని టిడిపి కార్పొరేటర్లు తప్పుపట్టారు. 11 లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న కౌన్సిల్‌కు సమాధానం చెప్పకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తారా అని డిప్యూటీ మేయర్ ప్రశ్నించారు. కమిషనర్ వైఖరిని ఆయన ఖండించారు. కమిషనర్‌కు అనుకూలమైన కొంత మంది అధికారులకు తమకు వ్యతిరేకంగా ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని బాలవజ్రబాబు మీడియా ఎదుట వ్యాఖ్యానించారు.

సమావేశం వాయిదా అనంతరం మేయర్ కావటి మనోహర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ అధికారుల తీరును తప్పుపట్టారు. డిప్యూటీ మేయర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని భావిస్తే కౌన్సిల్ దృష్టికి, తన దృష్టికి తీసుకురావాలని అంతేగాని సమావేశంను బహిష్కరించే అధికారం కమిషనర్‌కు లేదన్నారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ అధికారుల వైఖరి సరిగా లేదన్నారు. సభ్యుల ప్రశ్నలకు స్పష్టంగా సమాధానాలు ఇవ్వాలన్నారు. సభ్యుల ప్రవర్తన బాగా లేకపోతే మేయర్‌కు ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు.

అర్ధాంతరంగా ముగిసిన కౌన్సిల్

గత నెల 20వ తేదీన తొలుత కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాగా ఆ రోజు ఏజెండాలోని 23 అంశాలకే చర్చకు పరిమితం అయ్యారు. తిరిగి గత నెల 27న సమావేశం నిర్వహించాలని నిర్ణయించినా పలు కారణాలతో ఈనెల 4కి వాయిదా వేశారు. మొత్తం 99 ప్రశ్నలు, 370 ప్రతిపాదనలతో రూపొందించినా ఏజెండా రెండో దఫా సమావేశంలో కూడా కేవలం 8 ప్రశ్నలపైనే చర్చ జరిగి అర్ధాంతరంగా ముగిసింది.

టిడిపి కార్యకర్త షాప్ దగ్ధం

ప్రజాశక్తి - కారంపూడి : మండలంలోని చినకొదమగుండ్లకు చెందిన టిడిపి కార్యకర్త గొర్రేమల్ల ఆవులయ్యకు చెందిన కూల్ డ్రింక్ షాప్‌ను శుక్రవారం అర్ధరాత్రి దాటాక గుర్తు తెలియని దుండగులు తగలబెట్టారు. ఘటనా స్థలిని టిడిపి నాయకులు శనివారం పరిశీలించి బాధితుడు ఆవులయ్యకు రూ.10 వేల తక్షణ సాయం అందజేశారు. అనంతరం స్థానిక సిఐను కలిసి దుండుగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సత్తెనపల్లి సమావేశంలో మాట్లాడుతున్న వి కృష్ణయ్య

గుంటూరు సమావేశంలో మాట్లాడుతున్న వై నేతాజీ

కెఎస్ లక్ష్మణరావు గెలుపునకు కృషి చేయాలి

ప్రజాసంఘాల సమావేశంలో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి పిలుపు

ప్రజాశక్తి-సత్తెనపల్లి, గుంటూరు

ఉద్యోగులు, పెన్షనర్లు, కార్మికులు, ఇతర సామాన్య ప్రజల గళాన్ని చట్టసభల్లో వినిపించటానికి ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె.ఎస్. లక్ష్మణరావు విజయం కోసం ప్రజాసంఘాలన్నీ కృషి చేయాలని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం సత్తెనపల్లిలోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల సమావేశం, గుంటూరు బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో ప్రజా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగాయి. సత్తెనపల్లిలో సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు అధ్యక్షత వహించగా కృష్ణయ్య మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు ఎమ్మెల్సీగా గెలిచిన లక్ష్మణరావు ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల్లోని నిరుద్యోగులు, కార్మికులు, కర్షకుల సమస్యలపై శాసనమండలిలో మాట్లాడారని, ఆయా తరగతుల పోరాటాలకు అండగా నిలిచారని చెప్పారు. ఆయన్ను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. సమావేశంలో కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు జి.విజయకుమార్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, సీనియర్ నాయకులు గద్దె చలమయ్య పాల్గొన్నారు. గుంటూరు సమావేశంలో సిఐటియు నాయకులు కె.నళినీకాంత్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్, జిల్లా సహాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వి.వి.కె సురేష్, బ్యాంకు ఎంప్లాయీస్ సంఘం నాయకులు ఎం.సాంబశివరావు, సిఐటియు గుంటూరు నగర, తూర్పు పశ్చిమ కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, గుంటూరు నగర పౌర సంక్షేమ సంఘం నాయకులు ఎల్.ఎస్.భారవి, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు షేక్.అబ్దుల్‌సలీమ్, జెవివి నాయకులు జి.వెంకట్రావు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు ఆర్.స్వాతి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.కష్ణకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ మాట్లాడారు.

మేడికొండూరు సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల కేంద్రంమైన మేడికొండూరులో ప్రజా సంఘాల సమావేశం కరిముల్లా అధ్యక్షతన నిర్వహించగా కౌలురైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు మాట్లాడారు. కెఎస్ లక్ష్మణరావు కౌలురైతుల సమస్యలు, జిల్లా సమగ్రాభివృద్ధిపై శాసనమండలితోపాటు జిల్లాలోని పలు అధికారిక సమావేశాల్లోనూ ప్రస్తావిస్తున్నారని చెప్పారు. కౌల్దార్లకు రుణాలు, ఇతర సమస్యలపై అధికారులు, ప్రభుత్వానికి పలుమార్లు నివేదించి పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. స్కీం వర్కర్లు ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, పంచాయతీ వర్కర్స్, ఉపాధ్యాయ, ఉద్యోగులు, రైతులు, స్థానిక సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఆయన్ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని చెప్పారు. సమావేశంలో ప్రజా సంఘాల మండల కన్వీనర్ బి.రామకృష్ణ, ధనలక్ష్మి, గంగయ్య, సుజాత, ఎస్ఎం బాష, సాధిక్, వెంకటేశ్వర్లు, ఇమామ్, సుభాని పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్ నుండి పడి కార్మికుడు మృతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట : నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ మీద నుండి పడి భవన నిర్మాణ కార్మికులు మృతి చెందిన ఘటన పట్టణంలోని నరసరావుపేట రోడ్డు గంగానమ్మ గుడి సమీపంలో శనివారం జరిగింది. అర్బన్ సిఐ పి.రమేష్ వివరాల ప్రకారం.. నరసరావుపేట పట్టణం వెంగళ్‌రెడ్డి నగర్‌కు చెందిన సిరివేరి కోటేశ్వరరావు (35) రెండ్రోజుల నుండి అపార్ట్‌మెంట్ నిర్మాణంలో తాపీ పనికి వస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం 12 సమయంలో ప్రమాదానికి గురై 3వ అంతస్తు నుండి కిందపడ్డాడు. స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి ఇద్దరు కుమారులు కాగా భార్య నుండి వేరుగా ఉంటున్నట్లు తెలిసింది.

మహిళా కానిస్టేబుల్ అభ్యర్థులకు పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు పోలీస్ పరేడ్ మైదానంలో మహిళా కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు రెండోరోజైన శనివారమూ కొనసాగాయి. పరీక్షలకు 256 మంది హాజరవగా 30 మంది సంబంధిత ధ్రువ పత్రాలు లేకపోవడంతో వెనుతిరిగారు. మిగిలిన 226 మంది అభ్యర్థులకు కొలతలు పరీక్ష చేయగా 15 అనర్హులయ్యారు. మిగిలిన 211 మంది అభ్యర్థులకు 1600 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా 123 మంది అర్హత పొందారు. 123 మందికి 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా 11 మంది మాత్రమే అర్హత సాధించారు. 123 మందికి లాంగ్ జంప్ నిర్వహించగా 119 మంది అర్హత సాధించారు.

డాక్టర్ అంజిరెడ్డి ఫార్మసీ కళాశాలలో తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-రాజుపాలెం : రాజుపాలెం మండలం పరిధిలోని కొండమోడులో ఏర్పాటు చేసిన డాక్టర్ అంజిరెడ్డి ఫార్మసీ కళాశాలలో మొదటి ఏడాది తరగతులను ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్టర్ డా.విలియం కేరి శనివారం ప్రారంభించి మాట్లాడారు. ఫార్మసీ విద్య ప్రాధాన్యత, కోర్సు పూర్తయిన అనంతరం లభించే ఉద్యోగ అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. డాక్టర్ అంజిరెడ్డి విద్యా సంస్థల సెక్రటరీ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కళాశాల విశిష్టతను, కాలేజీలో సదుపాయాలను వివరించారు. శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకల సునీల్, నర్సింగ్ ప్రిన్సిపాల్ యన్ని ప్రేమజ, ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కర్, కాలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ క్రోసురు శ్రీకాంత్ పాల్గొన్నారు.

యువతను వ్యవసాయం వైపు ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చెందిందని, పంటలో ఎక్కడైతే చీడపురుగులు ఉన్నాయో అక్కడే డ్రోన్ టెక్నాలజీ సహాయంతో మందులు పిచికారి చేయవచ్చని చెప్పారు. పంటకు పట్టిన తెగులును రైతు గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోందన్నారు. కానీ డ్రోన్ టెక్నాలజీతో పంట తెగులును ముందుగానే గుర్తించి ఎక్కడ తెగులు వ్యాపించిందో అక్కడ మాత్రమే మందులను పిచికారి చేయొచ్చని వివరించారు. ఈ టెక్నాలజీని రైతులు అందిపుచ్చుకోవాలని కోరారు. భూసార పరీక్షల తర్వాతే పంటలు వేయాలని సూచించారు. శాటిలైట్, క్లౌడ్ టెక్నాలజీ వినియోగించి భూసార పరీక్షలకు సంబంధించిన సంపూర్ణ వివరాలను రైతులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ప్రస్తుతం వ్యవసాయంలో వీటి వినియోగం పెరిగిందని, రైతులకు డ్రిప్పులు, స్ప్రింక్లర్‌లపై రాయితీ ఇస్తామని చెప్పారు. యాంత్రీకరణకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని, రైతులకు ఏ యంత్రం కావాలో, ఏ కంపెనీ కావాలో.. ఇలా రైతుకు కోరుకున్నదే అందిస్తున్నామని తెలిపారు. విజ్ఞాన్ యూనివర్సిటీ కృషిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. విజ్ఞాన్స్ ఛైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ వ్యవసాయంలో సరికొత్త టెక్నాలజీ రావాలన్నారు. భారీగా రసాయన ఎరువులను వినియోగించి సాగు చేయడం సాధ్యం కాదని, అయితే సేంద్రీయ వ్యవసాయాన్ని దేశంలోని అందరూ ఒకేసారి కాకుండా, మెల్లమెల్లగా విస్తీర్ణాన్ని పెంచుకుంటుపోవాలని సూచించారు. ఒక్కసారిగా సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లిన శ్రీలంక చాలా దెబ్బతిందని ఉదహరించారు. రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించాలంటే యాంత్రీకరణ పెరగాలన్నారు. విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ మిగతా వర్సిటీల కంటే విజ్ఞాన్ వర్సిటీ భిన్నమని, వ్యవసాయం వైపు దృష్టి ఉండేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలు రావాలని అన్నారు. వ్యవసాయానికి సంబంధించిన సమస్యలను గుర్తించి, ప్రభుత్వం లేదా సంబంధిత అధికారులతో చర్చించి రైతులకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా 1వ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జివారి కోర్టులో, రాజమహేంద్రవరం

O.S.No.91/2022

బిట్వీన్

కుంటముక్కల నాగార్జున చౌదరి మరియు 3 అదర్సు **...వాదులు**

మరియు

Village Reconstruction Organization (India) (గ్రామీణ పున:నిర్మాణ సంస్థ, పెదకాకాని) రిప్రజెంటెడ్ బై అపరేషన్ డైరెక్టర్ F.A. పీటర్ డానియేల్ **...ప్రతివాదులు**

D4. M.శ్రీనివాసరావు, తండ్రి గురుబ్రహ్మం, స్వామిజీ అపార్టుమెంట్, చంద్రమౌళినగర్, గుంటూరు.

పై నంబరు దావా నందు 4వ ప్రతివాది అయిన నీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినను నీవు పుచ్చు కొనక ఎవాయిడ్ చేయు చున్నందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పబ్లికేషన్ ద్వారా నీకు తెలియజేయునది. ఏమనగా పై దావా ప్రతివాది అయిన నీ హాజరు నిమిత్తం ది. **24-01-2025** వాయిదా అయివున్నది. అందువలన నీవు **ది.24-01-2025** తేదిన ఉదయం **10.30**ని॥లకు నీవు స్వయముగా గాని నీ అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై దావాలోని ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల నిన్ను ఎక్స్ పార్టీ చేసి మీ పరోక్షమున పై దావా విచారించి తీర్మానము చేయబడునని, ఇందుమూలముగా నీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

ఇ.మురళీ శ్రీధర బాబు
(ఇ.యం.యస్.బాబు)
అడ్వకేట్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరిజిల్లా

ప్రకటన

మా క్లయింటు పిడుగురాళ్ళ పట్టణ కాపురస్తురాలు లేటు మొగిలి ఆంజనేయులు గారి భార్య కోటమ్మ గారి వల్ల సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, మా క్లయింటు ది. 26-12-2024న గుంటూరు నుండి పిడుగురాళ్ళ బస్సులో ప్రయాణించి తన డాక్యుమెంట్లు ఫైల్‌ను బస్సులో మర్చిపోయి గంగమ్మగుడి సమీపంలో దిగిపోయినారు. అందులో ద.నెం. 358/2009 SRO పిడుగురాళ్ళ దస్తావేజులు కలవు. దొరికిన వారు పిడుగురాళ్ళ పోలీసు వారికి లేదా మా క్లయింటు సెల్ నెం. 8179082587కి అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వగలరు.

ఇట్లు
కొప్పుల రామిరెడ్డి,
న్యాయవాది, పిడుగురాళ్ళ.
సెల్ : 99859 10062

IN THE PRL. JUNIOR CIVIL JUDGE, PIDUGURALLA
E.P. NO. 25/2024 IN O.S. NO. 221/2029

బిట్వీన్ :
యక్కల ప్రసాదరావు .... డి.హెచ్‌ఆర్
మరియు
కూనగు భాస్కరరావు, తండ్రి : శ్రీరంగయ్య, ఆర్/ఓ పిడుగురాళ్ళ టౌన్, మండలం,
పల్నాడుజిల్లా - 522413. .... జె.డిఆర్.

పై ఇ.పి.లోని (జె.డి.ఆర్)కు కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను పలుమార్లు ఇ.పి. నోటీసులు పంపిననూ జెడిఆర్ తీసుకొనక కాలయాపన చేయుచున్నాడు. మరియు జెడిఆర్ గత కొంతకాలంగా ఇక్కడ ఉండటం లేదని రిపోర్టు వచ్చినందున పై కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా ఇ.పి. నోటీసులు జెడిఆర్‌కి అందజేయవలసినదిగా ఆర్డరు వేసినారు. కావున ది. 20-1-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు మీరుగానీ, మీ అడ్వకేటుగానీ హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు ఇ.పి.ని మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
పెండేల చంద్రకళ
అడ్వకేట్,
పిడుగురాళ్ళ.
ఫోన్ : 9440668769

మహరాజ శ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : పిడుగురాళ్ళ
ఓ.యస్.నెం. 141/2021

శెట్టుపల్లి పూర్ణచంద్రరావు .... ప్లయిన్‌టిఫ్ (వాది)
మరియు
తప్పెట ఇషాక్ మరియు నలుగురు
.... డిఫెండెంట్ (ప్రతివాది)

పబ్లిక్ నోటీసు టు 5వ ప్రతివాది.
చింతిరాల హనుమయ్య, తండ్రి, వెంకట రామయ్య, వృత్తి: రియల్ ఎస్టేట్ వ్యాపారము, డోర్ నెం. 19-1099, 19వ వార్డు, రసూల్ పేట, పిడుగురాళ్ళ పట్టణం, పల్నాడు జిల్లా.

ప్లయిన్‌టిఫ్ (వాది) స్వాధీనంలో ఉంటున్న స్వంత స్థలంలో విభేదాలు సృష్టిస్తూ అందులోకి చొరబడేందుకు నీతోపాటుగా మరో నలుగురు వ్యక్తులు ప్రయత్నిస్తున్న కారణంగా పిడుగురాళ్ళ జూనియర్ వారి కోర్టులో ఇంజక్షన్ సూట్ సివిల్ దావా వేయడమైనది. దావా నెం. 141/2021 ఈదావాలో 5వ డిఫెన్డెన్ట్ (ప్రతివాది)గా ఉన్న మీకు కోర్టు ద్వారా అనేకసార్లు నోటీసులు పంపినను తీసుకోనందు వలన కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా బహిరంగముగా పబ్లిక్ నోటీసుగా తెలియజేయమని ఆదేశించడం మైనది. ది.7-01-2025న ఉదయం గం. 10-30లకి మీకు ఉన్న ఆక్షేపణలను స్వయంగా గాని మీ తరుపు లాయరు ద్వారా గాని తెలియజేసుకొనగలరు. అలాకాని పక్షంలో మీ పరోక్షమున దావా తీర్మానించెదరని తెలియజేయడ మైనది.

ఎస్.సాంబయ్య,
అడ్వకేట్, గుంటూరు.
సెల్ : 85558 61612

బహిరంగ ప్రక్రటన

కొనికి సాంబశివ రావు తండ్రి ఆంజనేయులు అను నేను పూర్తి సమాచారంతో జనులకు తెలియ జేయునది. నా యొక్క స్థలమునకు సంబం ధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నంబర్ 8064/2004 ను తీసుకుని నా స్వ గృహమైన నాదెండ్ల గ్రామం నుండి మోటార్ సైకిల్ పై ఫొటోస్టాట్ నిమ్మిత్తం నాదెండ్ల లోనే సెంటర్కు వచ్చి చుసుకునగా అవి లేవు. ఎక్కడో పడి పోయినవి. ఎంత వెతికినను కనిపించ లేదు. కావున అవి దొరికిన వారికి నా అడ్రస్సు కు తీసుకువచ్చి ఇవ్వగలరు. లేదానా సెల్ నెంబర్ కు..8374785996... ఫోన్ చేసి అయిన సమాచారం తెలుప గలరు. ఈ ఒరిజినల్ డాక్యుమెంట్ల ను ఎక్కడ, ఏ బ్యాంకులో తాకట్టు పెట్టలేదని, ఎవరికి హామీ ఉండే విధంగా ఇవ్వ లేదని, దురు ద్దేశ పూర్వకముగా ఎవ్వరికిని ఇచ్చి యుండి ఉండలే దని, వాస్తవంగానే పోయినవని తెలి యజేయడమై నది. ఇది నా పూర్తి సమ్మతి.

నా అడ్రస్:
కొనికి సాంబశివరావు.తండ్రి ఆంజనేయులు
డోర్ నం. 2-26, నాదెండ్ల గ్రామం, మరియు మండలం, పల్నాడు జిల్లా.
సెల్ నం.8374785996...

IN THE PRL. JUNIOR CIVIL JUDGE, PIDUGURALLA
E.P. NO. 23/2024 IN O.S. NO. 28/2021

బిట్వీన్ :
కొప్పరపు శివయ్య .... డి.హెచ్‌ఆర్
మరియు
కొనకండ్ల కాశీరామారావు, తండ్రి పూర్ణచంద్రరావు, ఆర్/ఓ. పిడుగురాళ్ళ టౌన్, మండలం,
పల్నాడుజిల్లా - 522413. .... జె.డిఆర్.

పై ఇ.పి.లోని (జె.డి.ఆర్)కు కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను పలుమార్లు ఇ.పి. నోటీసులు పంపిననూ జెడిఆర్ తీసుకొనక కాలయాపన చేయుచున్నాడు. మరియు జెడిఆర్ గత కొంతకాలంగా ఇక్కడ ఉండటం లేదని రిపోర్టు వచ్చినందున పై కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా ఇ.పి. నోటీసులు జెడిఆర్‌కి అందజేయవలసినదిగా ఆర్డరు వేసినారు. కావున ది. 20-1-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు మీరుగానీ, మీ అడ్వకేటుగానీ హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు ఇ.పి.ని మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
పెండేల చంద్రకళ
అడ్వకేట్,
పిడుగురాళ్ళ.
ఫోన్ : 9440668769

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, TENALI
AS 83/2024 IA 784/24

Between :
Annapureddy Siva Nagireddy
... Applant Petitioner
Vs
Annapureddy Satyanarayana Reddy (died) and others ....Respaondent

పేపరు ప్రకటన

రెస్పాండెంట్సు అడ్రస్సులు :
R3 : Annapureddy Koteswaramma W/o Satyanarayana Reddy, Door No. 289/3, Radhakrishna PUblic School Street, Kurnool Road, Beside Petrol Bunk, Ongole, Prakasam District.
R4 : Annapureddy Bhavani, D/o Satyanarayana Reddy, Door No. 289/3, Radhakrishna PUblic School Street, Kurnool Road, Beside Petrol Bunk, Ongole, Prakasam District.
R6 : Annapureddy Seshareddy S/o Balakrishna Reddy, H93F-P2 SMNR Garden's Road Bachupally, Bachupally, Hyderabad, Telangana, Pin - 500090

పై నెంబరు అప్పీలులో దావాలోని IA 784/24లో రెస్పాండెంట్స్ 3, 4, 6 రెస్పాండెంట్సు అయి మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు ద్వారాను, పోస్టు ద్వారాను మీకు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు చేయించుటకు గాను ది. 31-1-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక మీ తరపు అడ్వకేటుగారి ద్వారా గానీ కోర్టుకు హాజరై మీ ఆక్షేపనలు కోర్టుకు తెలుపుకోవలెను. లేనియెడల పై నెంబరు అప్పీలు దావాలోని IA 784/24 ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 31-1-2025
తెనాలి. **కె.గీతామాధవి,**
పిటీషనరు/ అప్పీలెంటు తరపు అడ్వకేటు,
తెనాలి. సెల్ : 9490343121, 7661861666

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన గుంటూరు సిటీ, బృందావన్ గార్డెన్స్, 3వ లైను నివాసి అయిన జూపూడి నరసయ్య వయస్సు 81 సం॥రాలు తండ్రి వెంకయ్య(లేట్) గారి సమాచారం మేరకు తెలియజేయుట ఏమనగా...

మా క్లయింట్ గుంటూరు సిటీ, బృందావన్ గార్డెన్స్, 3వ లైను, సర్వే నెం.22ఎ లోని రెండు ఎకరాల 73 సెంట్లలలో 378 చదరపు గజాల 2 3/4 అడుగుల నివేశ స్థలము గల పూరింటిని ఆళ్ళ వెంకట లక్ష్మీ నరసింహారావు తండ్రి అంజయ్య గారి నుండి క్రయము పొంది డాక్యుమెంట్ నెం.258 ఆఫ్ 1975, గుంటూరు సబ్.రిజిస్టార్ కార్యాలయంలో రిజిష్టర్ చేసి సర్వహక్కులతో అనుభవించుచున్నారు. అట్టి ఆస్థికి చెందిన ఒరిజినల్ దస్తావేజు ది.26-12-2024వ తేదీన మా క్లయింట్ ఇంటినుండి తీసుకొని అరండల్‌పేట లోని 11,12 లైన్ల మధ్యగల బుక్‌లవర్స్ పుస్తకాల షాపులో కొన్ని పుస్తకాలు కొనుగోలు చేసి తరువాత అరండల్ పేటలోని లాయర్‌గారిని కలిసి దస్తావేజులు చూపించి ఇంటికి వెళ్ళు క్రమంలో అరండల్‌పేట పరిసర ప్రాంతాలలో దస్తావేజులు పోగొట్టుకొన్నారు. కావున సదరు దస్తావేజు కలిగిన కవరు ఎవరికైన దొరికిన యెడల మాకు గాని, నా క్లయింటుకు గాని అందజేయ గలరు. అట్లుగాక సదరు దస్తావేజులను ఉపయోగించి ఏవిధమైన లావాదేవీలు జరిపిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

మిరియాల పిచ్చయ్య, మన్నవ జగన్నాథం,
న్యాయవాదులు, గుంటూరు, సెల్.నెం.9849306043

కిడ్నీ వ్యాధులపై నేడు ఆరోగ్యసభ

ప్రజాశక్తి-గుంటూరు : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో 'మూత్రపిండాలు- వ్యాధులు-జాగ్రత్తలు -చికిత్స' అనే అంశంపై నేడు ఉదయం 11 గంటలకు అరండల్‌పేట 15/1, కుబేరా టవర్స్‌లోని సంస్థ కార్యాలయంలో ఆరోగ్య సభ నిర్వహిస్తున్నట్లు, డాక్టర్ కిలారి సునీల్‌కుమార్ పాల్గొంటారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

IN THE PRL. JUNIOR CIVIL JUDGE, PIDUGURALLA
E.P. NO. 24/2024 IN O.S. NO. 29/2021

బిట్వీన్ :
కోత లక్ష్మీనారాయణ .... డి.హెచ్‌ఆర్
మరియు
కొనకండ్ల కాశీరామారావు, తండ్రి పూర్ణచంద్రరావు, ఆర్/ఓ. పిడుగురాళ్ళ టౌన్, మండలం,
పల్నాడుజిల్లా - 522413. .... జె.డిఆర్.

పై ఇ.పి.లోని (జె.డి.ఆర్)కు కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను పలుమార్లు ఇ.పి. నోటీసులు పంపిననూ జెడిఆర్ తీసుకొనక కాలయాపన చేయుచున్నాడు. మరియు జెడిఆర్ గత కొంతకాలంగా ఇక్కడ ఉండటం లేదని రిపోర్టు వచ్చినందున పై కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా ఇ.పి. నోటీసులు జెడిఆర్‌కి అందజేయవలసినదిగా ఆర్డరు వేసినారు. కావున ది. 20-1-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు మీరుగానీ, మీ అడ్వకేటుగానీ హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు ఇ.పి.ని మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
పెండేల చంద్రకళ
అడ్వకేట్,
పిడుగురాళ్ళ.
ఫోన్ : 9440668769

IN THE PRL. JUNIOR CIVIL JUDGE, PIDUGURALLA
E.P. NO. 26/2024 IN O.S. NO. 126/2022

బిట్వీన్ :
కొలిపాకుల కృష్ణా .... డి.హెచ్‌ఆర్
మరియు
కొనకండ్ల కాశీరామారావు, తండ్రి పూర్ణచంద్రరావు, ఆర్/ఓ. పిడుగురాళ్ళ టౌన్, మండలం,
పల్నాడుజిల్లా - 522413. .... జె.డిఆర్.

పై ఇ.పి.లోని (జె.డి.ఆర్)కు కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను పలుమార్లు ఇ.పి. నోటీసులు పంపిననూ జెడిఆర్ తీసుకొనక కాలయాపన చేయుచున్నాడు. మరియు జెడిఆర్ గత కొంతకాలంగా ఇక్కడ ఉండటం లేదని రిపోర్టు వచ్చినందున పై కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా ఇ.పి. నోటీసులు జెడిఆర్‌కి అందజేయవలసినదిగా ఆర్డరు వేసినారు. కావున ది. 24-1-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు మీరుగానీ, మీ అడ్వకేటుగానీ హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు ఇ.పి.ని మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
పెండేల చంద్రకళ
అడ్వకేట్,
పిడుగురాళ్ళ.
ఫోన్ : 9440668769

వేలం ప్రకటన
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. 168/2022 in O.S. 59/2019

Between :
Yeddu Suresh,
S/o Venkateswarlu Duggirala ... D.Hr.
And
1) Chokkakula Yamuna
W/o Subrahmanyam
2) Ch.Varalakshmi
3) Ch. Manideep, Duggirala ... J.Drs

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా జెడిఆర్స్ యొక్క స్థిరాస్తిని పై కోర్టువారిచే ది. 21-1-2025వ తేదీ ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Guntur District, Duggirala Sub D, Duggirala Mandal, Duggirala Village, Panchayat Area, duggirala Village D.No. 401/1A, Duggirala Village, Panchayat 3rd Block, Door No.3-182, Assessment No. 879 boundedb y :
East : Circar Poramboka
South : Site of Korrapati Lakshmi and valluri Seetha Rani
West : Site of Chokkakula Sambasivarao, Chokkakula Ravi Kishore.
North : Panchayat Road,
within these boundaries an extent of 172. Sq. yards of 143.80 Sq. mts.
Vacant house site and tiled house therein with all easement rights
DHR Value : 4,00,000/-
Amina Value Rs.9,00,000/-
Sale Date : 21-1-2025
Further hearing 5-2-2025
ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

పి.భూషణం,
యు.రాజశేఖర్,
డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేట్స్,
తెనాలి. సెల్ : 98495 75998

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, ఉప్పలపాడు గ్రామం, డోర్ నెం. 4-127రు కాపురస్తుడనైన కట్టా (లేటు) కన్నయ్య గారి కుమారుడు **కట్టా శ్రీనివాసరావు** గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది: శ్రీ పెదకాకాని సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం నెం. 5948/2024 రుగా రిజిష్టరు కాబడిన హక్కు విడుదల దస్తావేజు రీత్యాయున్నూ, శ్రీ మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, నెం.19283 /2024రుగా రిజిష్టరు కాబడిన సవరణ దస్తావేజు రీత్యాయున్నూ ఉప్పలపాడు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన ఉప్పలపాడు రెవిన్యూ గ్రామం తాలూకు డి.నెం. 193/3A గుర్తు మింజుమలె ఉప్పలపాడు గ్రామ పంచాయితీ డోర్ నెం. 3-67 దాఖలా చ.గ.193.6లు స్థలమున్నూ, సదరు స్థలములో గల డాబా ఇల్లు సదరు కట్టా శ్రీనివాసరావు గారికి సంక్రమించినది. **అట్టి ఆస్తికి శ్రీ గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, 847వ వాల్యూం, 346ల 348 పుటలలో నెం.679/1967 రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు లింకు దస్తావేజు అయి ఉన్నది.** నా క్లయింటు అయిన కట్టా శ్రీనివాసరావు ది.05-12-2024వ తేదీన ఉప్పలపాడు గ్రామం నుండి పెదకాకాని సబ్-రిజిస్ట్రారు ఆఫీసు సెంటర్ నందు ఫోటోస్టాట్ తీయుంచుటకు వచ్చుచుండగా సదరు 679/1967 రు గల దస్తావేజు పోయినది. ఎంత వెదికినా, దారిలో విచారించినా ఈ రోజు వరకు దొరకలేదు.

కావున పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజు ఎవరికైననూ దొరికిన యెడల దిగువ అడ్రసుకు తెలియజేయ వలసినదిగా కోరుచున్నాను. అటులగాక సదరు దస్తావేజు ద్వారా ఎటువంటి లావాదేవీలు జరిపిన గాని అవి అన్నియు నా క్లయింటును బైండు చేయజాలవని యిందుమూలముగా తెలియజేయడమైనది

ఆస్తి షెడ్యూలు : గుంటూరు డి॥ పెదకాకాని సబ్ డి॥ ఉప్పలపాడు గ్రామ పంచాయితి ఏరియాలో చేరిన ఉప్పలపాడు గ్రామం తాలూకు డి.నెం.193/3ఎ రు, య.1-22శెంట్లు మింజుమలె చ.గ. 193-6లు స్థలమున్నూ, అందలి నిర్మించియున్న అసిస్మెంటు నెం. 647రు, డోరు నెం.3-67రు బాపతు ఆర్.సి.సి. డాబా ఇల్లు మరియు ఎ.సి.సి. రేకుల షెడ్డు గల ఆస్తికి **హద్దులు :-** తూర్పు : కట్టా కృపమ్మ వగైరాల ఆస్తి లిం.108 లు. దక్షిణం : రోడ్డు హద్దు లిం.40 లు. పడమర : కాశీమాల ఏసు, ధర్మారావు గార్ల ఆస్తి హద్దు లిం.95లు. ఉత్తరం : గుంటూరు టూ నందివెలుగు రోడ్డు హద్దు లిం.40లు. యీ హద్దుల మధ్య చ.గ.193-6లు లేక సరియగు చ.మీ.161-87ర్లు నివేశన స్థలమున్నూ అందలి నిర్మించియున్న ఆర్.సి.సి. డాబా ఇల్లున్నూ మరియు ఎ.సి.సి. రేకుల షెడ్డు ఆస్తిన్నీ, సదరు ఆస్తికి అమర్చబడిన కరెంటు యస్.సి. నెం.1134314000618రు బాపతు కరెంటు కనెక్షన్ మరియు యావత్తు విశిష్ట సామాగ్రితో సహా.

పెదకాకాని,
తేది :05-01-2025

ఇట్లు
బేతపూడి నాయుడమ్మ,
న్యాయవాది,
డోర్ నెం. 1-516/ఎ, కొత్తపేట,
మంగళగిరి పట్టణం, గుంటూరు జిల్లా.
సెల్ నెం : 9394322229

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, తెనాలి
O.S No.263/2020 IN E.P No: 112/2022

Between:-
పాలడుగు గిరిధరరావు ... డిక్రీ హోల్డర్
మరియు
కొడాలి సుబ్బారావు .... జడ్జిమెంట్ డెటార్

ఈ దిగువ జడ్జిమెంట్ డెటార్స్ తాలుకు E.P షెడ్యులు ఆస్థిని ది.21-01-2025న ఉదయం 10:30 గంటలకు పై కోర్ట్ నందు బహిరంగ వేలముల వేయబడును. కాన పాటదారులు వేలములో పాల్గొన వలసినదిగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు జిల్లా తెనాలి సబ్ రిజిస్టర్, తెనాలి మండలం, పెదరావూరు గ్రామ, పెదరావూరు గ్రామ పంచాయతిలోని డి-నె: 387/6 లోని య. 0-16 సెంట్లలో య-0-7 1/4 సెంట్లు, సెంట్లు వెరశి 351 చ॥గ సమానం 293.46 స్క్వేర్ మీటర్స్ నందు 120 చ॥గ ఖాళీ నివేశన స్థలము నకు హద్దులు:
తూర్పు: కొడాలి సుబ్బారావుగారి భూమి హద్దు-30'.0
దక్షిణం: మూడు అడుగుల వెడల్పు కలిగిన జాయింట్ గల్లి -36'-0
పడమర: మూడు అడుగుల వెడల్పు కలిగిన కొడాలి సుబ్బారావు గారి జాయింట్ గల్లి 30'-0
ఉత్తరం: కొడాలి నాగయ్య భూమి హద్దు -36'-0
ఈహద్దుల మధ్య 120చ॥గ అనగా 143.518 స్క్వేర్ మీటర్స్ ఖాళీ నివేశన స్థలము ఇతర ఈజ్మెంట్ హక్కులతో సహా.
వేలం తేదీ :21-01-2025.
అమీనా విలువ: 5,76,000.00/-
డిక్రీ హోల్డర్ విలువ: 3,00,000.00/-
తదుపరి విచారణ తేదీ:31-01-2025.

ఎస్.బి.శివ
వేములపల్లి శ్రీనివాస్,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాదులు, తెనాలి.

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
E.P.No. 8 / 2020 in OS No. 210 / 2018
Between:
Choppavarapu Venkateswarlu ....DHR
And
Shaik Fathimoon & Others ....JDR's

పైనెంబరు ఇ.పి.లో ఇస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్స్ తాలూక ఆస్తిని వేలంవేయు టకు శ్రీ కోర్టు వారు **ది.17-02-2025**వ తేదికి వాయిదావేసినారు. కావున వేలం పాటలో పాల్గొన దలచినవారు వాయిదారోజున **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. కోర్టు వారి షరతులకు లోబడి వేలం పాట జరుగును.

Schedule: Guntur Dt., Guntur Sub.Dt. Guntur Municipal Corporation Area, Lalapet, Old Ward No.8, New Ward No.9, Plot No.3, T.S.No.224, Door No.18-8-21, Assessment No.16860, eastern side extent of 65sq.yards of site with RCC building built there with three rooms out of Ac.0.05 cents being bounded by:**East:**Property belongs to Shaik Naseer Ahammed, **South:**Property belongs to Shaik Babu,**West:** Municipal Road, **North:**Property belongs to Challa Prasanna Lakshmi and others. Within the above boundaries an extent of 65 sq.yards of site including RCC building with 3 rooms with all appurianances, fixtures and fittings thereon.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
డి.హెచ్.ఆర్ విలువ రూ.10,00,000/-
అమీనా విలువ రూ.10,00,000/-
వేలం వాయిదా ది.17-02-2025
ఫర్ధర్ హియరింగ్ ది.03-03-2025.

డి. నాగబాబు, డి.హెచ్.ఆర్ .తరపు న్యాయవాది ,
గుంటూరు, సెల్: 9440759153

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి
డాక్యుమెంట్ నెం: 5001/2000

గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్, భార్గవపేట, డోర్ నెం: 8-524 రు వాస్తవ్యులు చిట్టిబొమ్మ శేషయ్య గారి కుమారుడు చిట్టిబొమ్మ పాండు రంగారావు, వయస్సు 79 సం॥లు మరియు **చిట్టిబొమ్మ పాండు రంగారావు గారి భార్య చిట్టిబొమ్మ ముత్తమ్మ** వయస్సు 69 సం॥లు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా యొక్క క్లయింట్స్ **చిట్టిబొమ్మ పాండు రంగారావు మరియు చిట్టిబొమ్మ ముత్తమ్మ** లకు మంగళగిరి నందు **సర్వే నెం 244/1 లో గల చ.గ 262 లు ఖాళీ నివేశన స్థలం** కలదు. కుటుంబ అవసరాల నిమిత్తం నా క్లయింట్స్ ది.27-12-2024 వ తేదిన ఉదయం 10 గం.ల సమయంలో సదరు శిధిలావస్థలో వున్న పూరియిల్లు స్థలం ను అమ్మజూపటానికి గాను కాజ గ్రామంలో గల రియల్ ఎస్టేట్ ఆఫీసునకు వెళ్ళితిని. అక్కడకి వెళ్ళి చూడగా నా యొక్క బ్యాగ్ లోని సదరు స్థలమునకు సంభందించిన ఒరిజినల్ డాక్యుమెంట్ **కాజ గ్రామంలోనే పోయినవి.** సదరు డాక్యుమెంట్ నెం 5001/2000, ది.18-09-2000న SRO మంగళగిరి నందు రిజిస్టర్ కాబడినది. సదరు డాక్యుమెంట్ కోసం ఎంత వెతికనను దొరకలేదు.

షెడ్యూలు:- గుంటూరు డి. మంగళగిరి సబ్.డి. యిలాకా మంగళగిరి మున్సిపల్ ఏరియాలో చేరిన అన్ని మాలో 1వ వారికి భర్త, గారు, 2 టు 5 వార్లకు తండ్రి గారునూ అయిన మాదు నరసింహరావుకు కలిసి గారు మరియు మాలో 6వ వారికి తండ్రి గారు అయిన మాదు నారాయణ గారి పేరిటకి ది.9-7-1959 తేదిన మంగళగిరి కాపురస్తుడు దాచర్ల వెంకటప్పయ్య గారి కుమారుడు వెంకట నరసింహం గారి వల్ల మా స్వాధీన హక్కుభుక్తములో గల మంగళగిరి గ్రామం తాలూకు డి.నెం 244/1 లెటరు య 2-71 సెంట్లు మంజునులె మంగళగిరి 8వ వార్డు, డోరునెం. 8-524 రు గల శిధిలావస్థలో వున్న పూరి యిల్లు స్థలం కు హద్దులు-
తూర్పు- మాదు శ్రీనివాసరావు మరియు లక్ష్మణరావు గార్ల, స్థలంహద్దు అ 57 లు
దక్షిణం:- దీపాల అనందరావు గారి అని, హద్దు. ఆ 41 లు
పడమర:- జంజనం కోటేశ్వరమ్మ వగైరాలు వారి యిల్లు స్థలం హద్దు అ 58 లు
ఉత్తరం:- గ 5 లు వెడల్పు గల బజారు హద్దు. అ 41 లు

ఈ హద్యుల మధ్య **చ.గ. 262 లు లేక చ.మీ.220-08రు** స్థలమును మాత్రమే, అందు గల శిధిలావస్థలో వున్న తాటియాకుల యిల్లు, యింటికి సంబంధించిన కప్పు, కలప వగైరా యావత్ విశిష్ట సామానులతో సహా సదరాస్తి, ప్రభుత్వం వారిచే అసైన్ చేయలేదు. కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో 10 రోజులలో ఈ క్రింది అడ్రెస్స్ నకు తెలియపరచగలరు. అట్లు కానీ పక్షమములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మేము తీసుకొను సివిల్ క్రిమినల్ చర్యలకు మీరే బాధ్యులు

మంగళగిరి,
తారీఖు :04-01-2025

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A.,L.L.B.
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్ : 9394076578

ఎఎన్‌యు క్రికెట్ జట్టుకు 'కృష్ణవేణి' విద్యార్థి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్శిటీ క్రికెట్ జట్టుకు తమ విద్యార్థి ఎంపికైనట్లు నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఈనెల 3న ఎఎన్‌యు క్రీడా ప్రాంగణంలో ఎంపికలు చేపట్టగా బౌలింగ్ విభాగంలో తమ కళాశాలకు చెందిన జి.ప్రవీణ్ కుమార్ ఎంపికైనట్లు చెప్పారు. ఈనెల 16 నుండి 21 వరకు చెన్నైలోని మద్రాస్ యూనివర్శిటీలో జరగనున్న దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయ క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రవీణ్ పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రవీణ్‌ను వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఆర్.కె సతీష్‌బాబు, పీడీ ఇ.ఆదిబాబు అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న గద్దె ఉమశ్రీ

మహిళలకు ఐద్వా ఆటల పోటీలు

ప్రజాశక్తి - వినుకొండ

పెరుగుతున్న నిత్యావసర ధరల అదుపులో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె ఉమశ్రీ విమర్శించారు. స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశానికి ఐద్వా పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎస్.కె రంజాన్‌బి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉమశ్రీ మాట్లాడుతూ ధరల నేపథ్యంలో కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు పెరిగి ఈ ఒత్తిడి మహిళలపై తీవ్రంగా ఉంటోందన్నారు. పెరిగిన విద్యుత్ ఛార్జీల వలన పేద కుటుంబాలు అప్పుల ఊబిలోకి నెట్టబడ్డారని, రోజువారి కుటుంబాలు గడుపుకోవటం కోసం అప్పులు చేయాల్సి వస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం ఐద్వా నిర్వహించే ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళలకు పలు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజని, నాయకులు ఎం.తిరుమలలక్ష్మి, నాసర్‌బి, కోటమ్మ, సారమ్మ, కృష్ణవేణి, పద్మ, శివమ్మ, బాషాబి పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో కొత్తూరు చేనేత

ప్రజాశక్తి - విజయపురిసౌత్

హస్తకళా సేవాకేంద్రం, కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ సిహెచ్ సీడీఎస్ కార్యక్రమంలో భాగంగా ఆప్కో ఆధ్వర్యంలో మాచర్ల మండలం కొత్తూరులో జరుగుతున్న హస్త కళాకారుల డిజైన్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి శనివారం పరిశీలించారు. కొత్తూరులో చేనేత పరిశ్రమతో పాటు హస్తకళల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందడం గర్వించదగ్గ విషయమన్నారు. టై అండ్ డై హస్తకళాకారులు వృత్తిలో నైపుణ్యతను ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో హస్తకళా సేవాకేంద్రం విజయవాడ పీడీ సుధీర్ కుమార్, పున్నా కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభం

సత్తెనపల్లిలో భోజనం వడ్డిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను, అందుబాటులో ఉన్న అవకాశాలను సోపానాలుగా చేసుకొని ఉన్నత స్థానానికి చేరాలని విద్యార్థులకు పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు విద్యార్థులకు సూచించారు. సత్తెనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన శనివారం ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాల జోలికెళ్లకుండా, వ్యసనాలకు లోనుకాకుండా మంచి నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. కళాశాలలో విద్యా ప్రమాణాలు, ఉత్తీర్ణతా శాతం పెరగాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా అధ్యాపకులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో డివిఇఒ నీలావతి, డిఇఒ చంద్రకళ, ఆర్‌డిఒ రమాకాంతరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.షమీ, ప్రిన్సిపాల్ కె,పద్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రుచికరమైన, శుచితో కూడిన అన్ని రకాల పోషకాలు అందేలా విద్యార్థులకు భోజనం అందుతుందన్నారు. తాను కూడా అప్పడప్పుడూ వచ్చి మీతో కలిసి భోజనాలు చేస్తానని విద్యార్థులతో చెప్పారు. రాజకీయాల్లో ఉండే తమకు ఎలాంటి స్వార్థం లేని మీ మధ్య ఉన్నప్పుడు ప్రశాంతంగా ఉంటుందన్నారు. కాలేజీకి రాని వారి వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, ప్రిన్సిపాల్, ఎంఇఒ సురేష్, టిడిపి నాయకులు ఎం.పెద వెంకటరామిరెడ్డి, చినవెంకటరామిరెడ్డి, కె.అనిల్‌కుమార్, కె.దుర్గారావు, అనంతరాములు, ఎం.వాసు పాల్గొన్నారు.

మంత్రికి ఎమ్మెల్యే ఫోన్‌తో భోజనం..

ప్రజాశక్తి - రెంటచింతల: ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఒక్క పల్నాడు ప్రాంతంలోనే 14 మోడల్ స్కూల్స్ ఉండగా వాటికి అన్నిచోట్లా అనుబంధంగా హాస్టల్స్ ఉన్నాయి. అయితే మాచర్ల నియోజకవర్గంలో నాలుగు మోడల్ స్కూల్స్‌లో జెట్టిపాలెం, దుర్గి, కల్లకుంటలో హాస్టళ్లు లేవు. శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈ విషయాన్ని విద్యా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆయా విభాగాల అధిపతులకు ఫోన్ చేశారు. దీంతో శనివారం ఉదయం ఆయా పాఠశాలల్లో భోజనం ఏర్పాటు చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి మూడు పాఠశాలలకు హాస్టళ్లు వచ్చేలా చూడాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

మాచర్లలో భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక ఏపీ మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మధ్యాహ్నం భోజనం పథకాన్ని నాయకులు ప్రారంభించారు. వి.తిరుమల కూమార్, పిడుగురాళ్ల జెడ్‌పిటిసి జె.వెంకట కోటయ్య, ఏపీ మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ ఎ.రవి, వైస్ చైర్మన్ సఫియా, ప్రిన్సిపాల్ ఎస్.రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఇఒ గణేష్ ప్రారంభించారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ రఫీ, ప్రిన్సిపాల్ మేరీ సుజన్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ లూర్థు మేరీ పాల్గొన్నారు.

మరణం తర్వాతా సమాజం కోసం కళ్లం మునెమ్మ

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ తదితరుల నివాళి

శంకర్ ఆస్పత్రికి కళ్లు, వైద్యకళాశాలకు భౌతికకాయం దానం

నివాళులర్పింస్తున్న వి.కృష్ణయ్య, విజయ్‌కుమార్ తదితరులు. కళ్లం మునెమ్మ (ఫైల్)

ప్రజాశక్తి-ముప్పాళ్ల

నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా పోరాడిన కమ్యూనిస్టు కుటుంబం మునెమ్మదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య అన్నారు. మండలంలోని బొల్లవరానికి చెందిన కళ్లం మునెమ్మ (88) శనివారం మరణించగా భౌతికకాయాన్ని కృష్ణయ్యతోపాటు పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, ఏపూరి గోపాలరావు, జి.రవిబాబు, ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు జి.బాలకృష్ణ, టి.అమరలింగేశ్వరరావు, ఇతర కార్యకర్తలు, నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మునెమ్మ సమాజానికి విశేషమైన సేవలందించారని, ఆమె భర్త సత్యనారాయణరెడ్డి కూడా పార్టీ సభ్యులుగా సేవలందించారని అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)లో మునెమ్మ క్రియాశీలకంగా పని చేశారని, సామాజిక న్యాయం, సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. ఐద్వా అధ్యక్షులుగా మహిళా సాధికారత, సామాజిక మార్పును ప్రోత్సహించడంలో ఆమె అవిశ్రాంతంగా పనిచేశారన్నారు. మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఆమె తన అవయవాలు, కళ్లను దానం చేయడం దేశాన్ని వైద్యకళాశాలకు దానమివ్వడం ఆమె నిస్వార్థతకు నిదర్శనమని కొనియాడారు. ఇదిలా ఉండగా కళ్లం మునెమ్మ అవయవదానం, దేహదానం చేయడంతో శనివారం ఉదయాన్నే శంకర కంటి ఆసుపత్రి వైద్యులు కంటి భాగాన్ని సేకరించారు. అనంతరం భౌతికకాయాన్ని ఇబ్రహీంపట్నంలోని నిమ్మర వైద్య కళాశాల వైద్యులు స్వాధీనం చేసుకుని తీసుకెవెళ్లారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని, విద్యార్థులు చిన్ననాటి నుంచి శాస్త్రీయ దృక్పథం అలవరుచుకోవాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన శనివారం నిర్వహించారు. పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ ఆధ్వర్యంలో, జిల్లా సైన్సు అధికారి ఎస్.రాజశేఖర్ పర్యవేక్షణలో జిల్లాలోని 28 మండలాల్లోని పలు పాఠశాలల విద్యార్థులు తమ నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అరవిందబాబు ప్రారంభించి మాట్లాడారు. విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విధ్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందన్నారు. ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా పరిశీలించడం అలవాటు చేసుకుంటేకోవాలని, భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. డిఇఒ చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.

నూతన ఆవిష్కరణలతో జిల్లా వాసుల సమస్యల సాధనకై విద్యార్థులు శాస్త్రీయంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

విద్యార్థుల విద్య - వైజ్ఞానిక ప్రదర్శన..

ప్రదర్శనలో మూడు విభాగాలుగా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. టీజర్ విభాగంలో 14 ప్రదర్శనలు, విద్యార్థుల వ్యక్తిగత విభాగంలో 27 ప్రదర్శనలు, విద్యార్థుల బృంద విభాగంలో 25 ప్రదర్శనలు మొత్తంగా 66 నమూనాలను ప్రదర్శించారు. ఎగ్జిబిట్స్‌లో భాగంగా 15 పాఠశాలల నుండి, దాదాపుగా 300 పుస్తకాలను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులకు పుస్తక పఠనం పట్ల ఆసక్తిని కలిగించడం కోసం వివిధ రంగాలకు చెందిన పుస్తకాలతో ఈపుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. 23 మండలాల నుండి 8, 9, 10వ తరగలు విద్యార్థుల నుండి వచ్చిన 23 బృందాలకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఒక్కో బృందానికి ముగ్గురు చొప్పున మొత్తం 69 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా మొత్తం ప్రదర్శనలలో నుండి 6 ఉత్తమ ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలను అందించారు.

బహుమతులు ప్రదానం చేసిన కలెక్టర్

విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సందర్శించారు. నమూనాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వినూత్న ఆలోచనలతో సాంకేతికతను అందిపుచ్చుకుని అత్యున్నత స్థానానికి ఎదగాలన్నారు. ఉత్తమ నమూనాలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జెసి సూరజ్ గనోరే దనుంజయ్, ఎస్ఎస్ఎన్ కళాశాల పాలక మండలి అధ్యక్షులు కె.విజయ్‌కుమార్, సెక్రటరీ ఎన్.సుబ్బరాయ గుప్త, సత్తెనపల్లి డివైఇఒ ఎం.ఏసుబాయి, నరసరావుపేట ఎంఈఓ-2 నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రారంభించిన కలెక్టర్, తూర్పు ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నజీర్ అహ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలసి భోజనం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మూడు కళాశాలల్లో అక్షయ పాత్ర వారు భోజనం సరఫరా చేస్తారని, రెండు కళాశాలల్లో బడిలో మధ్యాహ్న భోజనం వండే ఏజెన్సీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పథకంలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు ప్రభుత్వమే సమకూరుస్తుందన్నారు. విద్యాశాఖ విద్యార్థుల విద్యాభివృద్ధికి జూనియర్ కళాశాలల్లో పనిగంటలు పెంచటం జరిగిందన్నారు. అలాగే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన వున్న విద్యార్థుల విద్యా పని తీరును పెంపొందించడానికి విద్యా కిట్లను అందజేయడం జరిగిందన్నారు. సంకల్ప్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం మెరుగుపరచడం, విద్యార్థుల ఉత్తీర్ణత శాతంపై స్టార్ రేటింగ్‌ను ప్రవేశపెట్టటం జరిగిందన్నారు. క్వశ్చన్ బ్యాంకులను అధ్యయనం చేయడానికి మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే నజీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదవారు విద్యకు దూరం కాకూడదని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కళాశాలలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వం అందించే అన్ని పథకాలను అందిపుచ్చుకుని చదువుకోవాలన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడి మన బడి- మన భవిష్యత్తు కార్యక్రమం క్రింద కళాశాలల్లో విద్యార్థినిల టాయ్‌లెట్స్ పూర్తి చేయడానికి రూ. 24,09,078 లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. త్వరలో ఇంటర్ విద్యార్థినిలకు సైకిల్ కూడా అందించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యశాఖ అధికారి జె.పద్మ, డిఇఒ సి.వి.రేణుక, కళాశాల ప్రిన్సిపాల్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

భోజనాన్ని రుచి చూస్తున్న ఎస్ఎఫ్ఐ, ఇతర సంఘాల నాయకులు

మధ్యాహ్న భోజనం అమలు హర్షణీయం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఇంటర్ కాలేజిల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పున:ప్రారంభించటం హర్షణీయం అని ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు యశ్వంత్, సమీర్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజిలో ప్రారంభించిన మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు పరిశీలించారు. విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇంటర్ విద్యార్థులకు ఈ పథకాన్ని రద్దు చేశారని, పథకాన్ని పున:ప్రారంభించాలని పెద్ద ఎత్తున పోరాడినట్లు చెప్పారు. ప్రభుత్వం స్పందించి తిరిగి ప్రారంభించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సుభానీ, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు నాయకులు పాల్గొన్నారు.

చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌ముందు నిరసన తెలుపుతున్న కార్మికులు, నాయకులు

అక్రమ నిర్బంధానికి నిరసన

చేబ్రోలులో సమస్యను పరిష్కరించాలని శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న పంచాయతీ కార్మికులను భయభ్రాంతులకు గురిచేసేందుకు పోలీసులు కొత్తపన్నాగం పన్నారు. అయితే కార్మికులు చైతన్యంతో తిప్పికొట్టండంతో వారు దిగిరాక తప్పలేదు. అక్రమంగా తొలగించిన పంచాయతీ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని చేబ్రోలులో జరుగుతున్న ఆందోళన శనివారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులకు మద్దతుగా ప్రదర్శన చేస్తూ వస్తున్న పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరావును విషయాలు మాట్లాడు కుందాం రమ్మనిపిలిచి, అకస్మాత్తుగా పోలీస్ వ్యాన్‌లో ఎక్కించకు పోయారు. దీంతో వెంటనే కార్మికులు పోలీస్ స్టేషన్ వరకు అక్రమ నిర్బంధాలను విడనాడాలని తమ నాయకుడిని బయటకు పంపాలని,నిరసన ప్రదర్శన నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఎదురు ధర్నా చేశారు. అనంతరం పోలీసులు యూనియన్ నాయకుడిని వదిలిపెట్టడం పెట్టారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

కార్మికుల ఆందోళనకు మద్దతు తెలిపిన సిపిఎం - మంగళగిరి, మేడికొండూరు, ఫిరంగిపురంలో సిఐటియు నిరసనలు

ప్రజాశక్తి - చేబ్రోలు

తొలగించిన పంచాయతీ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అధికారుల డిమాండ్ చేశారు. చేబ్రోలు అక్రమంగా తొలగించిన 12 మంది కార్మికులను తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని జరుగుతున్న ఆందోళన నాలుగో రోజుకు చేరిన సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించవలసిన అధికారులు , పోలీసు యంత్రాంగం , అక్రమ తొలగింపులు, అక్రమ అరెస్టులతో కార్మిక వర్గాన్ని భయభ్రాంతులకు గురిచేయాల నుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న కార్మిక నాయకుని అరెస్టు చేయటం సరికాదన్నారు. తక్షణమే విధులు నుండి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ తొలగింపులకు ఎవరు పాల్పడిన దానిని తిప్పి కొట్టాల్సిన అవసరం కార్మిక వర్గంపై ఉందని గుర్తు చేస్తున్నామన్నారు. కనీస నిబంధనలు పాటించకుండా అధికారులు ఏకపక్ష ధోరణితో వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. చిన్న విషయాన్ని రాద్ధాంతం చేస్తూ పంచాయతీ సెక్రెటరీ వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తుందన్నారు. కార్మికుల పొట్ట కొట్టే విధానాన్ని మానుకోవాలని హితవు పలికారు. సమస్యలు పరిష్కరించాలని జిల్లా పంచాయతీ అధికారి డిపిఓకి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్ర మంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారా యణ, పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి చింతల శ్రీను, సీఐటీయూ మండల కార్యదర్శి సిహెచ్ హనుమంతరావు, ఎన్ రమేష్ బాబు, నాయకులు ఆదిశేషు, రాం బ్రహ్మాచారి, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాఘవమ్మ, దివ్యశ్రీ నాగేశ్వరమ్మ, సుజాత, దీపిక పాల్గొన్నారు.

కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న పాశం రామారావు

నిరవధిక సమ్మెలో పాల్గొన్న క్లాప్ ఆటో డ్రైవర్లు

నిరవధిక సమ్మెలోకి క్లాప్ ఆటో డ్రైవర్లు

ప్రజాశక్తి - మంగళగిరి

క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిఐటియు నాయకులు వివి జవహర్లాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు. క్లాప్ ఆటో డ్రైవర్లు రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వారు విమర్శించారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం అమలు చేయాలని, నెలకు వేతనం రూ.24 వేల 500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక పర్యాయములు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో సమ్మెకు పోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పరిష్కరించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం, మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, యూనియన్ అధ్యక్షులు డి శివ, కార్యదర్శి ఎం రవి, యూనియన్ నాయకులు ఆర్ కృష్ణ, వై శివ, పి శ్రీనివాసరావు, యోహాన్ పాల్గొన్నారు.

తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-మంగళగిరి: చేబ్రోలులో అక్రమంగా తొలగించిన పంచాయతీ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని మంగళగిరి తాడేపల్లి-కార్పొరేషన్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు శనివారం రాత్రి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ మాట్లాడుతూ అక్రమ పద్ధతిలో పంచాయతీ కార్మికులను తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు నిబంధనలను సైతం ఉల్లంఘించి, ఇష్టానుసారంగా కార్మికులను తొలగించడం సరికాదని అన్నారు. అక్రమంగా తొలగించడమే కాకుండా కార్మికులపై తప్పుడు ఆరోపణలు చేయడం అన్యాయమన్నారు. తక్షణమే తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పూర్ణచంద్ర రావు, గోపి, ఆంజనేయులు, పార్వతి, శివ పాల్గొన్నారు.

చాలీచాలని వేతనాలతో పనులు

ప్రజాశక్తి - మేడికొండూరు

చేబ్రోలులో అక్రమంగా తొలగించిన గ్రామపంచాయతీ కార్మికులను విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, పేరేచర్ల సెంటర్లో, పేరేచర్ల గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల యూనియన్ అధ్యక్షులు ఎస్ఎం భాషా మాట్లాడుతు చాలీచాలని వేతనాలతో ప్రజల పరిశుభ్రత కోసం పని చేస్తున్నటు వంటి కార్మికులపై అక్రమ తొలగి ంపులు అంటే పిచ్చుక పై బ్రహ్మాస్త్రం లాంటిది అన్నారు. తక్షణమే అధికారులు చర్చించి సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు.

కార్మికుల పొట్టగొట్టడం అన్యాయం

ప్రజాశక్తి- ఫిరంగిపురం

చేబ్రోలులో కార్మికు లను అక్రమంగా తొలగించ డానికి నిరసిస్తూ, వారి ఆందోళనకు మద్దతుగా ఫిరంగిపురం లో గ్రామపంచాయతీ వర్కర్స్ చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి ఎస్ఎం వలీ మాట్లాడుతూ కార్మికులకు ఎటువంటి సమాచారం లేకుండా విధులనుండి నిలిపివేయటం కార్మికులు వారి కుటుంబాల పొట్టగొట్టటం అవుతుం దన్నారు. గత మూడు రోజులుగా చేపడుతున్న సమస్య పరిష్కారం కోసం అధికారులు కానీ ప్రజాప్రతి నిధులు గానీ చర్యలు చేపట్ట పోవటం సరికాదన్నారు. కార్యక్ర మంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రామారావు, నాయకులు శ్రావణ్, బాలయ్య, ఇబ్రహీం, సతీష్, వెంకటేశ్వరమ్మ, సునీత, రామారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కార్మికుల్ని విధుల్లో తీసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు : చేబ్రోలులో అక్రమంగా తొలగించిన పంచాయతీ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని గుంటూరు నగర భవన నిర్మాణ కార్మిక సంఘం నగర ప్రధాన కార్యదర్శి పి.దీవెనరావు, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం డొంకరోడ్డు జోన్‌లోని భవన నిర్మాణ కార్మికుల నగర కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతు కార్మికుల ఆందోళనకు మద్దతు తెలిపారు. సమావేశంలో నాయకులు కె.సీతయ్య, కార్యదర్శి పోలే విమల్‌కుమార్, ఎం.సారథి, జె.రాజు, బుజ్జి, వాసు పాల్గొన్నారు.

అంధుల్లో ఆత్మస్థయిర్యం అవసరం

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

అంధులు ఆత్మస్థయిర్యంతో ముందుకు సాగాలని.. సాధించాలనే పట్టుదల ఉంటే అంధత్వం అడ్డురాదని మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతిని అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషా వలి ఆధ్వర్యంలో శనివారం పెన్షనర్ల భవనంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ పోలూరు నరసింహారావు, పట్టణ సీఐ పచ్చిపాల ప్రభాకర్ రావు, రిటైర్డ్ డిప్యూటీ డీఈవో గాదె రామకృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరై, బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వివరించారు. అనంతరం 40 మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న షేక్ పాషావలి

భవిత కేంద్రంలో వేడుకలు

ముప్పాళ్ల : అంతర్జాతీయ లూయీ బ్రెయిలీ దినోత్సవాన్ని సందర్భంగా స్థానిక ముప్పాళ్ల జిల్లా పరిషత్ పాఠశాల భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఎం.సీతారామిరెడ్డి, పాఠశాల హెచ్ఎం నాగేంద్రమ్మ ముఖ్య అతిథులుగా మాట్లాడారు. దృష్టి లోపం గల విద్యార్థులకు విద్య అందించడంలో బ్రెయిలీ కృషి చాలా గొప్పదన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అవసరాల గల పిల్లల ఉపాధ్యాయులు పి.అర్జున్, ఎల్.శ్రీను, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని తాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్లస్ టు విద్యార్థులకు శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి-2 తాడిశెట్టి సత్యనారాయణ ప్రారంభించారు. ఎంఈఓతో పాటు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ఛైర్మన్ పున్నారావు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

ముందస్తు జాగ్రత్తలతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి- మాచర్ల

వయసుతోపాటు ఏర్పడే అనేక సమస్యల పట్ల బాలికలు అవగాహన కలిగి ఉండాలని సీనియర్ వైద్యులు విజయకుమారి, భవ్యశ్రీఅన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎటువంటి సమస్యలూ రాకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మాచర్ల రోటరిక్లబ్ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొండవీటి కృష్ణకుమారి, కార్యదర్శి నిమ్మగడ్డ సురేఖ, అన్నపురెడ్డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు నూతన వస్త్రాల అందజేత

ప్రజాశక్తి-పెదకూరపాడు

పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు కాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను శనివారం టిడిపి మండల అధ్యక్షులు రమేష్, పెదకూరపాడు సర్పంచ్ రాజు అందజేశారు. ఎమ్మెల్యే ప్రవీణ్ జన్మదినోత్సవం సందర్భంగా వీటిని అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు నవీన్, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రాంగోపాలరావు, గల్లా బాబురావు, కాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ అధ్యక్షులు శీలంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.

ఘనంగా ఎమ్మెల్యే ప్రవీణ్ జన్మదినోత్సవం

ప్రజాశక్తి - క్రోసూరు

ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ జన్మదినోత్సవాన్ని క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో శనివారం ఘనంగా నిర్వహిం చారు. అభిమానులు, పార్టీ శ్రేణుల సమక్షంలో ఎమ్మెల్యే ప్రవీణ్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు.

శేషారావుకు ప్రకృతి అభ్యుదయ రైతు పురస్కారం

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు గ్రామానికి చెందిన దర్శి శేషారావుకు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఉత్తమ ప్రకృతి అభ్యుదయ రైతు పురస్కారాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం అందజేశారు. విజ్ఞాన్ యూనివర్సిటీలో రైతు నేస్తం ఫౌండేషన్, విజ్ఞాన యూనివర్సిటీ వ్యవసాయ విభాగం సంయుక్తంగా ఈ పురస్కారం అందించాయి. వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబిస్తూ, ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచినందుకు మంత్రి అచ్చెన్నాయుడు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. శేషారావును పల్నాడు జిల్లా డీపీఎం అమల కుమారి, గుంటూరు డీపీఎం రాజకుమారి, బాపట్ల డీపీఎం వాణిశ్రీ అభినందించారు.



బాలోత్సవంలో సత్తాచాటిన సత్తెనపల్లి విద్యార్థులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఇటీవల పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన బాలోత్సవంలో తెలుగు పద్య పఠన విభాగంలో సత్తెనపల్లి పట్టణానికి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు ఎ.శ్రీనివాసరావు, రాఘవేంద్రరావు వారిని అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

ఘనంగా నారాయణ పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 19వ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఇఒ-1 వి.నాగరత్నం, ఎంఇఒ-2 ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ భవిష్యత్‌కు ప్రాథమిక విద్య పునాది వంటిదన్నారు. చదువు మనిషి ఎదుగుదలతో పాటు వారి జీవిత గమ్యాన్ని చేర్చేదిగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ సిహెచ్ సృజన మాట్లాడుతూ 2005లో ప్రారంభమైన తమ పాఠశాల నుంచి ఇప్పటివరకు 10 మంది డాక్టర్లు, 38 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్తులు, 40 ఇంజినీర్లు తయారయ్యారని చెప్పారు. పదో తరగతి ఫలితాల్లోనూ మండల స్థాయిలో మొదటి, రెండు, మూడు స్థానాల్లో తమ విద్యార్థులు నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, సెక్రటరీ పోపూరి వెంకటేశ్వర్లు, పోపూరి బ్రహ్మానందం, పోపూరి గంగయ్య చౌదరి పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు అన్న దానం చేయడం అభినందనీయమని వైద్యులు దినేష్, సురేష్ అన్నారు. శనివారం స్థానిక వైద్యశాలలో ఎన్ఆర్ఐ కృష్ణప్రసాద్.. తన సోదరుడు ఉన్నం వీరేశ్వరరావు జ్ఞాపకార్థం రోగుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. సొంత ఊరిని మర్చిపోకుండా సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని తెలిపారు.

చెన్నకేశవ హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-కారంపూడి

చెన్నకేశవ దేవస్థానం హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు ఈవో కొల్లి హనుమంతరావు, సింగరెట్ల దేవస్థానం ఈవో సి.హెచ్.శివనాగిరెడ్డి తెలిపారు. పట్టణంలోని చెన్నకేశవ ఆలయంలో శనివారం కమిటీ సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టారు. ఏడాది కాలంలో రూ.1,31,046 ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు.

అభివృద్ధి పనుల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి బసు శనివారం నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. అభివృద్ధికి సంబంధించిన పనులలో మెరుగైన ఫలితాలు సాధించాలని, ప్రభుత్వ లక్ష్యం మేరకు పని చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కృష్ణకుమారి, ఏవో పేరిరెడ్డి, ఈవోపీఆర్‌డీ డి.తనాగానంద్ తదితరులు పాల్గొన్నారు.

జొన్నలగడ్డ గ్రామంలో నీటి పథకం పరిశీలన

నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో గల సిపిడబ్ల్యూ వాటర్ స్కీంను సీఈవో పరిశీలించారు. వాటర్ స్కీంకు సంబంధించిన పని తీరు, ఇతర వివరాలు తెలుసుకున్నారు. క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులకు సత్కారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పొట్ల అరుణకుమారి, యెల్లినేడి లక్ష్మీతులసి, జవ్వాజి రామ్మోహనరావు, మారెళ్ల స్వామి, శిరిగిరి మణికంఠలను పలువురు న్యాయవాదులు, టీడీపీ నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి సీనియర్ సివిల్‌కోర్టు పీపీ బగ్గి నరసింహారావు, సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు అంచుల నరసింహారావు, మునినిబాబు, దాసరి తిరుపతిరావు పాల్గొన్నారు.

రహదారి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కారంపూడి

కారంపూడి పట్టణంలోని స్థానిక తండా కాలనీలో సీసీ రహదారి పనులను శనివారం గ్రామ సర్పంచ్ సరస్వతి బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రహదారి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి చొరవతో మేజర్ పంచాయతీ కారంపూడిని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగుల నాయక్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.

కోటి మంది టీడీపీ కార్యకర్తలకు బీమా

ప్రజాశక్తి-కారంపూడి

కోటి మంది టీడీపీ కార్యకర్తలకు బీమా చేయించేందుకు మంత్రి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చర్యలు తీసుకుంటున్నారని ఆ పార్టీ నాయకులు చిరుమామిళ్ల శ్రీను, కోదాడ ప్రభాకర్ తెలిపారు. కోటి మంది కార్యకర్తల కోసం ఒకేసారి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే తొలిసారి అని చెప్పారు. కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా లభిస్తుందని తెలిపారు.

నదిలోకి దూకి.. ఈదుకుంటూ వచ్చి!

➤ యువకుడి అత్యుత్సాహం

➤ నిర్ఘాంతపోయిన పోలీసులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కృష్ణానది ప్రకాశం బ్యారేజ్ 14వ ఖానా వద్ద దిగువ ప్రాంతంలోకి ప్రకాశం బ్యారేజ్ రైలింగ్ నుంచి ఓ యువకుడు శనివారం కృష్ణానదిలోకి దూకాడు. అది గమనించిన ప్రజలు.. తాడేపల్లి పోలీసులకు సమాచారం అందించారు. నదిలోకి దూకిన యువకుడు.. పైకి తేలకుండా నీటిలో నుంచి ప్రకాశం బ్యారేజ్ కిందకు వెళ్లాడు. వంతెనపై ఉన్న వారికి అతడు కనిపించకపోయే సరికి ఆత్మహత్య చేసుకున్నాడని భావించారు. సమాచారం అందుకున్న తాడేపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఇదే సమయంలో యువకుడు నీటిలో తేలుతూ, శవాసనం వేసి కనిపించాడు. పోలీసులు సైతం ఆ యువకుడు నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని భావించి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. సుమారు 50 అడుగుల ఎత్తు నుంచి దూకడంతో నీటి అడుగున ఉన్న కాంక్రీట్ ఫ్లోరింగ్ తగిలి మృతి చెంది ఉంటాడని భావించారు. 20 నిమిషాల అనంతరం ఆ యువకుడు ఈత కొట్టడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అతనిని పైకి రావాలని సూచించారు. పోలీసులను చూసి కంగారు పడిన ఆ యువకుడు.. దిగువ యాప్రాన్ నుంచి కృష్ణానది గేట్లు ఎక్కి, మరలా ఎగువ ప్రాంతంలో ఈదుకుంటూ కిందకు దిగి ప్రకాశం బ్యారేజ్ గేట్ల వైపు సొరంగ మార్గం ద్వారా విజయవాడ వైపు వెళ్లిపోయాడు. యువకుడు అత్యుత్సాహం వల్ల పోలీసులతోపాటు.. ప్రజలు కూడా కంగారుపడ్డారు. చివరికి క్షేమంగా ఒడ్డుకు చేరడంతో ఊపిరి పీల్చుకున్నారు.

బ్రిడ్జిపై నుంచి గమనిస్తున్న పోలీసులు.. నదిలో తేలుతున్న యువకుడు

గ్రామాల అభివృద్ధికి సమన్వయ కృషి అవసరం

ప్రజాశక్తి-పెదనందిపాడు

గ్రామాలు అభివృద్ధి పథంలో పయనించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో కె.శ్రీనివాసరావు సూచించారు. శనివారం పెదనందిపాడులో జరిగిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వివిధ అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పనులు, రోడ్ల, డ్రైనేజీ మరమ్మతులు వంటివి పూర్తి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి పి.శ్వేత, సర్పంచ్ దాసరి పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో వినతులకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - పెదనందిపాడు

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులన్నింటినీ పరిష్కరించాలని ఆర్డీవో కె.శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. మండలంలోని గోగులమూడి గ్రామంలో శనివారం తహసీల్దార్ పి.శంకర్‌బాబు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశిత సమయంలోగా వినతులకు పరిష్కారం చూపాలని చెప్పారు. పలు సమస్యలపై 15 అర్జీలు వచ్చాయని తహసీల్దారు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సాహితీ మోహన్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పట్టణ పారిశుద్ధ్యంపై తెనాలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్థానిక 35, 36వ వార్డుల కౌన్సిలర్లు గొడవర్తి సాయి హరేరామ్, తాడిబోయిన బ్రహ్మేశ్వరరావులతో కలిసి వార్డు సమస్యలపై ఆరా తీశారు. రహదారులపై అస్తవ్యస్తంగా ఉన్న పనులను చక్కదిద్దారు. రెండు వార్డుల్లో కాలువల నిర్వహణ అవరిశుభ్రంగా ఉందని కౌన్సిలర్లు ఫిర్యాదు చేయడంతో యుద్ధప్రాతిపదికన కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్ తొలగించారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - తెనాలి రూరల్

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని సబ్ కలెక్టర్ వి.సంజనా సింహ అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం గర్భస్థ శిశు లింగనిర్ధారణ చట్టంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీసీ, పీఎన్‌డీటీ చట్టానికి సంబంధించిన బోర్డులను స్కానింగ్ సెంటర్లలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఆడ శిశువుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేటు మందుల దుకాణాల్లో అబార్షన్ మాత్రలను విక్రయించకుండా ఔషధ నియంత్రణ శాఖ ద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు పాఠశాల దశ నుంచి నైతిక విలువలను తెలియజేస్తూ, కనీస వివాహ వయస్సుపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఉప వైద్యాధికారిణి డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ తెనాలి డివిజన్లో ఉన్న 66 స్కానింగ్ సెంటర్లపై నిఘా ఉందని, విధిగా తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు ప్రతి ఏడాదీ రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, లింగ నిర్ధారణ గురించి అడగడం నేరమని తెలిపారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో ఏపీ ప్రసాద్, ఆర్ఎం రాజేశ్వరి, బి.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సంజన

సంగీతం విభాగంలో ముగిసిన కార్యశాల

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని గాన గంధర్వ ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యూజిక్ లో రెండు రోజుల వర్క్ షాపు శనివారంతో ముగిసింది. ఆల్ ఇండియా రేడియోలో వయోలిన్ టాప్ గ్రేడ్ విద్వాంసులుగా పేరొందిన బి.వి.దుర్గ భవాని పాల్గొని.. విద్యార్థులకు మనోధర్మం- రాగాలాపన, స్వర కల్పన అనే అంశాలను వివరించారు. సంగీతం నేర్చుకునే వారికి మనోధర్మంపై అవగాహన ఉండాలని చెప్పారు. రాగాలాపన, స్వర కల్పనలో పట్టు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాటి ద్వారానే మంచి సంగీత విద్వాంసులుగా నిలుస్తారని సూచించారు. సంగీతం పట్ల విద్యార్థులకు ఉన్న సందేహాలను ఆమె నివృత్తి చేశారు. విభాగాధిపతి డాక్టర్ సి.మంజుల, అధ్యాపకురాలు పి.పావని తదితరులు పాల్గొన్నారు.

దుర్గాభవానికి సత్కరిస్తున్న విశ్వవిద్యాలయ అధ్యాపకులు

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-దుగ్గిరాల

దుగ్గిరాల గ్రామానికి చెందిన దోస్త్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక ఎస్సై ఎస్.వెంకట రవి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గెలుపోటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. మొత్తం 22 టీమ్‌లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ బానావత్ ఖుషి బాయి, మాజీ ఎంపీపీ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో రహదారులకు మహర్దశ

ప్రజాశక్తి-దుగ్గిరాల

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారులకు మహర్దశ పట్టిందని ఇన్‌చార్జి ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. మండలంలోని కంఠంరాజు కొండూరు నుంచి చిలువూరు వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర రహదారి మరమ్మతు పనులను రూ.కోటి 75 లక్షల వ్యయంతో శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిలువూరు మాణిక్యం, ఎంపీటీసీ సభ్యులు మేరీ రోజమ్మ, కార్యదర్శి ఎం.శరత్, టీడీపీ నాయకులు తోటకూర సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో ఈసీసీఈ డే

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణ పరిధిలో గల శాలివాహననగర్, గండాలయ్యపేట అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం ఈసీసీఈ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ-1 సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ.. సృజనాత్మకత, సంఖ్యా పరిజ్ఞానం గురించి పిల్లలు ఏం నేర్చుకున్నారో తల్లిదండ్రులు తెలుసుకోవాలని సూచించారు. దీనికోసం ప్రీ స్కూల్ పిల్లలతో కూరగాయల మార్కెట్ నిర్వహణపై రోల్ ప్లే చేయించారు. కార్యక్రమంలో ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్లు సునీత, కళ్యాణి, వినీల, గాయత్రి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

'కార్మికుల పక్షాన పోరాడిన ఆదాం'

ప్రజాశక్తి - దాచేపల్లి

వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ బండ్ల ఆదాం అని సిపిఐ గురజాల నియోజకవర్గం కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు. శనివారం నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురం సిపిఐ కార్యాలయంలో బండ్ల ఆదాం ఐదవ వర్ధంతిని నిర్వహించారు. ఆదాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఏసీసీ కార్మికుల ఆవేదన పాలకులకు పట్టదా?

మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు దుర్గారావు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

దాదాపు 32 సంవత్సరాలుగా ఏసీసీ కార్మికుల పట్ల పాలక పక్షాలు చూపుతున్న నిర్లక్ష్యానికి కార్మికులు బలి అవ్వాల్సిందేనా? అని సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారంతో 32వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 171 మంది ఏసీసీ కార్మికులు అనారోగ్యానికి గురై, ఆర్థిక ఇబ్బందులతో మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలం పాటు పోరాటం చేస్తున్న కార్మికుల ఆకలి కేకలు పాలక పక్షాలకు పట్టడం లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ఏసీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా జోక్యం చేసుకొని, అండగా నిలవాలని కోరారు. ఏఐఎఫ్‌టీయూ నాయకులు ఆదినారాయణ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

దీక్షల్లో ఎం.శారద, బి.నవనీతం, వి.లక్ష్మి, డి.రమాదేవి, శివకుమారి తదితరులు కూర్చొన్నారు. సూర్య ప్రకాష్, అంకయ్య, ఆశీర్వాదం, సాంబయ్య, ఆరిఫ్, ఇస్మాయిల్, ఎం.గురవయ్య, వై.సుబ్బారావు, పిచ్చయ్య, రమాదేవి, శా రమ్య, స్వామీజీ, శివ నాగలక్ష్మి, అగ్గయ్య తదితరులు సంఘీభావం తెలిపారు.

రేపు టెలికం సలహా కమిటీ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టెలికం అడ్వయిజరీ కమిటీ సమావేశం సోమవారం ఉదయం 9 గంటలకు గుంటూరు చంద్రమౌళీనగర్ బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో జరుగుతుందని జిల్లా జనరల్ మేనజరు ఎస్.శ్రీధర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిలు లావు శ్రీకృష్ణదేవరాయులు, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి తదితరులు పాల్గొంటారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

టైపు లోయర్‌లో హరితసాయికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

ప్రజాశక్తి మంగళగిరి

స్టేట్‌ఫస్ట్ ర్యాంకు సాధించిన హరిత సాయి

టైపు లోయర్ పరీక్షలో మంగగిరికి చెందిన ఆరాధ్యుల హరితసాయి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. శనివారం మాధవి టైప్ ఇనిస్టిట్యూట్ నిర్వాహకులు ఈ సందర్భంగా మాట్లాడుతు ఎపి స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ 2024లో నిర్వహించిన టైప్ రైటింగ్ పరీక్షలో తమ ఇనిస్టిట్యూట్ విద్యార్థిని హరితసాయి రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిందని తెలిపారు.200 మార్కులకు 196మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ వచ్చిందన్నారు. హరితసాయిని నిర్వాహకులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

సి.ఎ. ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్‌కు మొదటి ర్యాంకు

ప్రజాశక్తి-గుంటూరు

ర్యాలీని ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు తదితరులు

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా గతనెల 26న ప్రకటించిన సి.ఎ.ఫైనల్ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు ఆలిండియా 1వ ర్యాంక్, 33వ ర్యాంక్, 34వ ర్యాంక్, 40వ ర్యాంక్ సాధించిన సందర్భంగా శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. బ్రాడీపేట లోని కళాశాల ప్రాంగణం నుండి శంకర్‌విలాస్, లాడ్జిసెంటర్ మీదుగా తిరిగి కళాశాల వరకూ నిర్వహించిన ఈ ర్యాలీని తొలుత మాస్టర్‌మైండ్స్ క్యాంపస్ ఇన్‌చార్జి వై.శ్రీనివాసరావు, ఆంజనేయ విజయ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీ గొప్ప జ్ఞాని : జెసి భార్గవ్ తేజ

ప్రజాశక్తి-గుంటూరు

లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జేసి, ఎమ్మెల్యేలు

సర్ లూయిస్ బ్రెయిలీ తన 15వ ఏటనే అంధులకు ఎంతో ఉపయోగపడే విధంగా బ్రెయిలీ లిపిని అందించిన గొప్ప జ్ఞాని అని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ అన్నారు. శనివారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని విభిన్న ప్రతిభావంతుల వసతిగృహ ఆవరణలో సర్‌లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జేసీ ఏ.భార్గవ్‌తేజ గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, తూర్పు ఎమ్మెల్యే ఎండీ నసీర్ అహ్మద్‌తో కలసి పాల్గొన్నారు. తొలుత వసతిగృహ ఆవరణలోని లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ అంధులు విద్యను అభ్యసించేందుకు వీలుగా కేవలం ఆరుచుక్కలతో లూయిస్ బ్రెయిలీ రూపొందించిన లిపి ప్రపంచంలో ఒక గొప్ప ఆవిష్కరణ అని అన్నారు. ఇంతటి ఉన్నతమైన పనిని లూయిస్ తన 15వ ఏటనే రూపొందించటం విశేషం అన్నారు. లూయిస్ బ్రెయిలీ తన లిపి ద్వారా జ్ఞానాన్ని ప్రపంచానికి పంచగలిగాలరన్నారు. ఈ జ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున అంధులకు అనేక సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. 2014 నుంచి ఇప్పటి వరకు 758 ల్యాప్‌టాప్‌లు అందించటం జరిగిందని, 137 మంది విజువల్లీ హ్యాండీక్యాప్‌లకు ఉద్యోగావకాశాలు కల్పించటం జరిగిందన్నారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ అంధులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి వారి అభ్యున్నతికి తోడ్పాటుగా ఉంటామన్నారు. అనంతరం అంధ విద్యార్థులకు క్రికెట్ కిట్‌లు అందించారు. వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ అంధుల శ్రేయస్సు కోసం కల్పించిన సౌకర్యాలను వారికే వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గుంటూరు పట్టణంలో సర్ లూయిస్ బ్రెయిలీ విగ్రహ ప్రతిష్టాపన చేయాలని, మున్సిపల్ కాంప్లెక్స్‌లలో షాపులు కేటాయించి తోడ్పాటు అందించాలని కోరారు. ఆర్టీసీ బస్సులలో అందులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చునే విధంగా చర్యలు తీసుకోవాలని, గృహ వసతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ సువార్త, కార్పోరేటర్ పద్మ, వివిధ సంఘాల నాయకులు కొలగాని శ్రీనివాసరావు, యామిని నరిసింహారావు, పి.కష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక టిజెపిఎస్ కళాశాలలో శనివారం కెరీర్ గైడెన్స్, ప్లేసెమెంట్ సెల్ ఆధ్వర్యంలో డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ఏవిధంగా సిద్దం కావాలి, పోటీ ప్రపంచంలో ఉపాధి అవకాశాలు ఏవిధంగా మెరుగుపరుచుకోవాలో జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి డి.దుర్గాబాయి వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవటానికి యువత టెక్నాలజీని, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, డిగ్రీ ఇంచార్జ్ భానుమురళి, ప్లేస్‌మెంట్‌సెల్ కన్వీనర్ శ్రీ. సి. హెచ్. చంద్ర శేఖర్, సభ్యులు శ్రీ. జి. సురేష్ కుమార్, వై. సి.హెచ్ మణి, టి. శ్రీలత, యన్ సంగీత మరియు ఎంప్లాయ్మెంట్ సిబ్బంది మళ్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలపై ప్రతిష్టంభన

పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇంత వరకు ఆచరణకు నోచుకోలేదు. దీనిపై ఇప్పటి వరకు ఎటువంటి మార్గదర్శకాలు రాలేదు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని సిఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిసభలో ఈ విషయం చెబుతున్నారు. కానీ ఇంత వరకు ఎటువంటి కదలిక లేదు.

జనవరి మొదటి వారంలో జన్మభూమి నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తారని రెండు నెలలుగా ప్రచారం జరుగుతోంది. కానీ జన్మభూమి నిర్వహించలేదు. దీంతో స్థలాల కోసం దరఖాస్తులు ఎవరికి సమర్పించాలన్న అంశంపై ఎటువంటి స్పష్టమైన ఆదేశాలు రాలేదు. గత ప్రభుత్వ హయంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2.32 లక్షల మందికి జగనన్న కాలనీల లే అవుట్లలో ఇళ్ల స్థలాలను కేటాయించారు. ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. తొలి విడత ఉమ్మడి జిల్లాలో 1.20 లక్షల ఇళ్లకు అనుమతి ఇవ్వగా కేవలం 30 వేల ఇళ్లుపూర్తయ్యాయి. మిగతా ఇళ్ల పై నత్తనడక కొనసాగుతోంది. అయితే గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీల్లో లబ్ధిదారులకు స్థలాలు కేటాయించినా వాటిల్లో నిర్మాణాలకు ఎక్కువ మంది లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ, పోరంబోకు, రైల్వే, కాల్వల గట్లపై ఇళ్ల నిర్మాణం చేసుకుని జీవిస్తున్న వారికే ఎక్కువ మందికి .జగనన్న కాలనీల్లో సెంటు స్థలం ఇచ్చారు. సెంటు స్థలం తమకు సరిపోదని, అంతేగాక అంత దూరం తాము వెళ్లలేమని చాలా లబ్ధిదారులు స్థలాలు తీసుకున్న ఇంటి నిర్మాణంపై వెనుక అడుగు వేశారు. దీంతో చాలా కాలనీల్లో ఇంటి నిర్మాణం ప్రారంభం కాక అవన్న పిచ్చి మొక్కలతో గుబురులుగా పెరిగాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత వరకు ఈ కాలనీలపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మరో వైపు తాము నివశిస్తున్న స్థలాలనే రెగ్యులరైజేషన్ చేయమని వేలాది మంది పేద వర్గాలు కోరుతున్నాయి. ఎన్నికల ముందు అన్ని నియోజకవర్గాల్లో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి స్థలాలను రెగ్యులరైజేషన్ చేయించి పట్టాలు ఇప్పిస్తామని హామీలు గుప్పించారు. ఆయా నియోజక వర్గాల్లో ప్రజలు ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్ అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. ఈ అంశంపై ఎమ్మెల్యేలు అధికారులను సంప్రదిస్తున్నారు. అధికారులు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సిందని చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 50 వేల కుటుంబాలు రెగ్యులరైజేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. వీరంతా ఆయా స్థలాల్లో తాత్కాలిక, శాశ్వత కట్టడాలు కట్టుకుని విద్యుత్, కుళాయి కనెక్షన్లు పొంది ఉన్నారు. చాలా మంది మునిసిపాలిటీ, పంచాయతీలకు పన్నులు కూడా చెల్లిస్తున్నారు.వీరిలో ఎక్కువ మందికి జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు కేటాయించారు. జగనన్న కాలనీలన్ని పట్టణాలకు చాలా దూరంగా ఏర్పాటు చేశారు. దీంతో అక్కడికి వెళ్లేందుకు చాలా మంది పేదలు ఇష్టపడటం లేదు. కాలనీల్లో ఇప్పటికి మౌలిక వసతులు లేవు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి అక్కడే పట్టాలు ఇవ్వాలని కోరగా గత ప్రభుత్వం ఇందుకు నిరాకరించింది. మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరిలోనే దాదా 30,000 మంది నిరు పేదలు ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు. రైల్వే కట్టల పక్కన, నీటిపారుదల శాఖ చెరువులు, కాలువల పక్కన, రెవెన్యూ పోరంబోకు స్థలాల్లో నివాసం ఉంటున్న వీరికి పట్టాలిపిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ అంశంపై ఇంకా ప్రభుత్వ నుంచి సానుకూల నిర్ణయం రాలేదు. అలాగే గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో కూడా ఇదే రీతిలో దాదాపు 25 వేల మంది పేద వర్గాలు నివశిస్తున్నారు. వీరిలో ఎక్కువ మందికి పేరేచర్ల, లాం, కొర్నేపాడులో స్థలాలు కేటాయించారు. కానీ తాము గుంటూరు వదిలి వెళ్లమని వీరు గట్టిగా చెబుతున్నారు.అలాగే తెనాలి, రేపల్లే, వేమూరు, పొన్నూరు, చిలకలూరిపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో ఈ తరహా పేద వర్గాలు అధికంగా ఉన్నారు.

వీక్షణం

(ఎ.వి.డి.శర్మ)

విజేతలతో డిఇఒ, ఇతర అధికారులు

మట్టిలో మాణిక్యాలు..

జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఆకట్టుకున్న ప్రాజెక్టులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో సైన్స్ దృక్పదాన్ని పెంపొందించటానికి, నైపుణ్యాలను అభివృద్ధి చేయటానికి పాఠశాల విద్యాశాఖ ప్రత్యేకంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్న జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శనివారం స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉన్న పరీక్షా భవన్‌లో జరిగింది. జిల్లావ్యాప్తంగా 18 మండలాల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు రూపొందించిన ప్రాజెక్టులు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ప్రతి మండలం నుండి విద్యార్థి వ్యక్తిగత ప్రాజెక్ట్, గ్రూప్ ప్రాజెక్ట్, ఉపాధ్యాయుల ప్రాజెక్టును వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించారు.ప్రజలు రోజువారీ జీవితంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారాలు వెతికే ప్రయత్నం చేస్తూ విద్యార్థులు పలు ప్రాజెక్టులు రూపొందించారు. అలాగే బుక్‌ఫెయిర్, క్విజ్ పోటీలు కూడా నిర్వహించారు.విద్యా వైజ్ఞానిక ప్రదర్శను జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక, సమగ్ర శిక్ష ఎపిసి విజయలక్ష్మి, డిసిఇబి సెక్రెటరీ ఎ.తిరుమలేష్, ఎంఇఒ ఖుద్దూస్, ఉర్దూ డిఐ ఖాసిం తదితరులు పాల్గొని ప్రారంభించారు. జిల్లా సైన్స్ అధికారి ఎస్.కె.గౌసుల్‌మీరా అధ్యక్షతన జరిగిన సభలో డిఇఒ రేణుక మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి మండల స్థాయికి అక్కడ ప్రతిభ చూపిన వారితో జిల్లా స్థాయి ప్రదర్శన ఏర్పాటు చేశామని, జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపికచేస్తామన్నారు. రాష్ట్ర స్థాయి విజేతలు జనవరి నెలాఖరులో పాండిచ్చేరిలో జరిగే సదరన్ స్థాయి ప్రదర్శనకు ఎంపికవుతారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రతి సైన్స్ ప్రదర్శనలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు రమణయ్య, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం వసుంధర తదితరులు పాల్గొన్నారు.

విజేతలు..: గ్రూపు విభాగంలో రావెల జెడ్పీహైఎస్ కె.గౌరీనాథ్, షేక్.లతీఫ్, ఎస్ఎస్ఎన్ఒ ప్రభుత్వ హైస్కూల్ గుంటూరు విద్యార్థులు ఎండి.అనిసా బేగం, ఎర్తినా, మేడికొండూరు జెడ్పీహెచ్ఎస్ అక్షయ, లిఖిత గెలుపొందారు. వ్యక్తిగత విభాగంలో నారాకోడూరు జెడ్పీహెచ్ఎస్ షేక్.నజ్మా, ముట్లూరు జెడ్పీహెచ్ఎస్ ఎస్.పవన్‌దుర్గ, మంగళగిరి సిజిజెఆర్ హైస్కూల్ షేక్.సనఫిర్దోసి గెలుపొందారు. ఉపాధ్యాయ ప్రదర్శనలో జిజిపాలెం జెడ్పీహెచ్ఎస్ టీచర్ జి.శ్రీనివాసరావు, సిరిపురం జెడ్పీహైస్కూల్ టీచర్ ఎన్.భాస్కరరావు, వట్టిచెరుకూరు జెడ్పీహెచ్ఎస్ నుండి కె.రామారావు గెలుపొందారు.

గ్యాస్‌లీక్ అలారంతో ప్రమాదాల నియంత్రణ..

పార్థసారథి, గౌస్, 9వ తరగతి, పెదనందిపాడు జెడ్పీహైస్కూల్..

అక్కడక్కడా గ్యాస్ లీకు అయ్యి ప్రమాదాలు జరగటం చూస్తూ ఉంటాం. కానీ గ్యాస్ లీక్ అవుతున్న విషయం అనేక మంది గుర్తించకపోవటం వల్ల ప్రమాద తీవ్రత పెరుగుతుంది. ఇటువంటి ప్రమాదాలను అరికట్టేం దుకు గ్యాస్ లీక్ అలారాన్ని గౌస్, పార్థసారథి రూపొందించారు. గ్యాస్ లీకు అయినప్పుడు సెన్సార్ల ద్వారా గుర్తించి అలారం మోగుతుంది.దీంతో వెంటనే దీన్ని గుర్తించి ప్రమాదాన్ని అరికట్టవచ్చు. అలాగే ఆలారం మోగటం ప్రారంభం అవగానే ఆటోమేటిక్‌గా ఫ్యాన్ కూడా అన్ అయ్యి గ్యాస్ మొత్తం బయటకు వెళ్లే విధంగా ఏర్పాటు చేసుకోవచ్చు.

సర్వింగ్ రోబోట్‌తో అనేక ప్రయోజనాలు..

షేక్.నజ్మా, 9వ తరగతి, నారాకోడూరు జెడ్పీ హైస్కూల్..

వేర్వేరు ప్రాంతాల్లో ఆహారం అందించటానికి నజ్మా సర్వింగ్ రోబోట్ తయారు చేసింది. హోటళ్లు, మాల్స్, హాస్టల్స్‌లో, ఇళ్లలో ఇలా ఎక్కడైనా ఉపయో గించుకునే విధంగా ఈ రోబోట్ ఆహారాన్ని తీసుకొస్తుంది. కదలలేని స్థితిలో ఉన్న వారికి, దివ్యాంగులు ఆహారం తెచ్చుకోలేని వారికి రోబోట్ ద్వారా వారి దగ్గరకు తీసుకెళ్లవచ్చు. ఈ రోబోట్‌ను ఫోన్ ద్వారా నియంత్రించవచ్చు.